ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం

RNI No:/2023/87888



**పాత్రికేయులు కావలెను**

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న ప్రజా రిపబ్లిక్ తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.

ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888



Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -263 | పేజీలు - 8 వెల - 03/- | మంగళవారం 06 జనవరి 2026


## ఉమర్ ఖలీద్, షర్జీల్ ఇమామ్‌లకు బెయిల్ నిరాకరణ




**2020 ఢిల్లీ అల్లర్ల కుట్ర కేసులో ఉమర్ ఖలీద్, షర్జీల్ ఇమామ్‌కు చుక్కెదురు**

**వీరిద్దరి బెయిల్ పిటిషన్లను తిరస్కరించిన సుప్రీంకోర్టు**

**ప్రాథమిక ఆధారాలున్నాయని, ఉపా చట్టం నిబంధనలు వర్తిస్తాయని వెల్లడి**

**ఇదే కేసులో ఐదేళ్లుగా జైలులో ఉన్న మరో ఆరుగురు నిందితులకు బెయిల్ మంజూరు**

న్యూఢిల్లీ,**జనవరి 05 (రిపబ్లిక్ న్యూస్)**
2020లో దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన అల్లర్ల వెనుక భారీ కుట్ర ఉందన్న ఆరోపణలతో నమోదైన కేసులో విద్యార్థి నేతలు ఉమర్ ఖలీద్, షర్జీల్ ఇమామ్‌లకు సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. వీరిద్దరూ దాఖలు చేసుకున్న బెయిల్ పిటిషన్లను సర్వోన్నత న్యాయస్థానం తిరస్కరించింది. అయితే, ఇదే కేసులో ఐదేళ్లకు పైగా జైలులో ఉన్న గల్ఫిషా ఫాతిమా,మిగతా 2లో...




## జల వివాదాలను సామరస్యంతో
# పరిష్కరించుకుందాం

**గుంటూరులో ప్రపంచ తెలుగు మహాసభలలో సీఎం చంద్రబాబు**

**రాజమహేంద్రవరంలో తెలుగు విశ్వవిద్యాలయం ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడి**

**ప్రపంచవ్యాప్తంగా 10 కోట్ల మంది తెలుగు మాట్లాడుతున్నారని వ్యాఖ్య**

**తెలుగువారి ఆత్మగౌరవాన్ని ఎన్టీఆర్ చాటిచెప్పారని కొనియాడిన సీఎం**

**గుంటూరుజనవరి 05 (రిపబ్లిక్ న్యూస్)**
మాతృభాష మన మూలాలకు, మన సంస్కృతికి ప్రతీక అని, ప్రపంచంతో పోటీ పడేందుకు ఆంగ్లం అవసరమే అయినప్పటికీ మాతృభాషను విస్మరిస్తే మన ఉనికినే కోల్పోయినట్లు అవుతుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. రాజమండ్రిలో తెలుగు విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేస్తున్నామని ఆయన ప్రకటన చేశారు. గుంటూరులోని శ్రీ సత్యసాయి ఆధ్యాత్మిక నగరంలో మూడు రోజులుగా జరుగుతున్న మూడో ప్రపంచ తెలుగు మహాసభల ముగింపు వేడుకల్లో సోమవారం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, "సంక్రాంతి కంటే ముందు వచ్చిన పండుగ ఈ ప్రపంచ తెలుగు మహాసభలు. తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడు నందమూరి తారక రామారావు పేరును ఈ వేదికకు పెట్టడం చాలా సంతోషంగా ఉంది" అని పేర్కొన్నారు. మిగతా 2లో...




## జ్ఞాన ఆధారిత సమాజ నిర్మాణంలో
# యూనివర్సిటీలదే కీలకపాత్ర

**వీసీలు కేవలం పరిపాలన అధిపతులు కాదు: మంత్రి నారా లోకేశ్**

**వీసీలు సంస్కరణల రాయబారులుగా పనిచేయాలన్న లోకేశ్**

**బోధన, ఉపాధి, పరిశోధనలపై వీసీలకు 5 కీలక సూచనలు**




అమరావతి,**జనవరి 05 (రిపబ్లిక్ న్యూస్)**
వైస్ ఛాన్సలర్లు (వీసీలు) కేవలం పరిపాలన అధిపతులుగా మిగిలిపోకూడదని, విద్యారంగాన్ని నడిపించే నాయకులుగా, సంస్కరణల రాయబారులుగా పనిచేయాలని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. జ్ఞాన ఆధారిత సమాజాన్ని నిర్మించడంలో విశ్వవిద్యాలయాల పాత్ర అత్యంత కీలకమని ఆయన స్పష్టం చేశారు. సోమవారం అమరావతిలో రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ అధ్యక్షతన జరిగిన పబ్లిక్ యూనివర్సిటీల వైస్ ఛాన్సలర్ల సమీక్ష సమావేశంలో లోకేశ్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. తన పాదయాత్రలో ఎంతో మంది యువతను కలిశానని, సర్టిఫైట్లు చేతిలో ఉన్నా ఉద్యోగాలు లేక గందరగోళంలో ఉన్నారని లోకేశ్ ఆవేదన వ్యక్తం చేశారుమిగతా 2లో...

## ఫోన్ ట్యాపింగ్ కేసులో హరీష్ రావుకు ఊరట

**ప్రభుత్వ పిటిషన్ కొట్టివేసిన సుప్రీం ధర్మాసనం**




న్యూఢిల్లీ,**జనవరి 05 (రిపబ్లిక్ న్యూస్)**
ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్ రావుకు సుప్రీం కోర్టులో భారీ ఊరట లభించింది. ఈ కేసుకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన ఎస్ఎల్పీని సుప్రీం ధర్మాసనం డిస్మిస్ చేసింది. ఫోన్ ట్యాపింగ్ కేసులో హరీష్ రావును విచారించేందుకు అనుమతి ఇవ్వాలంటూ సుప్రీం కోర్టులో తెలంగాణ సర్కార్ పిటిషన్ దాఖలు చేసింది. ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రా వాదనలు వినిపించారు.మిగతా 2లో...

## దేవుడిని కూడా వదలకపోవడం దారుణం

**శబరిమల బంగారం మాయం కేసులో సుప్రీం వ్యాఖ్య**

న్యూఢిల్లీ**జనవరి 05 (రిపబ్లిక్ న్యూస్)**
శబరిమల బంగారం తాపడాల కేసులో సోమవారం సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. దేవుడినీ వదిలిపెట్టలేదంటూ ట్రావెన్‌కోర్ దేవస్వమ్ బోర్డు మాజీ సభ్యుడు శంకర్‌దాస్ పిటిషన్‌ను కొట్టివేసింది. కనీసం దేవుడు, ఆలయం జోలికివెళ్లకుండా ఉండాల్సిందని ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ కేసులో శంకర్‌దాస్ కూడా బాధ్యులేనని పేర్కొంది. మిగతా 2లో...



## ఓఎన్‌జీసి పైపులైన్‌లో గ్యాస్ లీక్

**భారీగా ఎగిసిపడ్డ మంటలు**

**-అప్రమత్తం అయిన అధికారులు**

అంబేద్కర్ కోనసీమ,**జనవరి 05 (రిపబ్లిక్ న్యూస్)**
మలికిపురం మండలం ఇరుసుమండలో ఓఎన్జీసీ పైపులైన్ నుంచి గ్యాస్ లీకై భారీగా మంటలు ఎగసిపడ్డాయి. గ్యాస్ గాలిలోకి ఎగజిమ్మడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. అది చూసి గ్రామస్థులు ప్రాణ భయంతో పరుగులు తీశారు. అధికారులకు సమాచారం ఇవ్వడంతో మండల తహశీల్దార్ సంఘటనా స్థలానికి చేరుకున్నారు. గ్యాస్ లీక్ అవుతున్న ప్రదేశాన్ని పరిశీలించి వెంటనే ఓఎన్జీసీ అధికారులకు సమాచారం అందించారు.



## 'పోలవరం-నల్లమల'ను
# అడ్డుకుంటాం

**గోదావరి ట్రిబ్యూనల్ నిబంధనలను ఉల్లంఘించిన ఏపీ**


**అనుమతులివ్వరాదని వివిధ కేంద్ర విభాగాలకు లేఖలు**

**హరీశ్‌రావు లేఖను సీడబ్ల్యూసీ ఆమోదించలేదు**

**ఈనెల 12న సుప్రీంకు స్వయంగా హాజరవుతా**

**: నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

హైదరాబాద్**జనవరి 05 (రిపబ్లిక్ న్యూస్)**
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన పోలవరం-నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్ట్‌ను అడ్డుకుంటా మని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తేల్చిచెప్పారు. సోమవారం శాసనసభ ఆవరణలో మీడియాతో చిట్‌చాట్ నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతిపాదనలు ముమ్మాటికి గోదావరి జల వివాదాల ట్రిబ్యునల్ (జీడబ్ల్యూడీటీ)1980 అవార్డ్‌తో పాటు అంతరాష్ట్ర జల నిబంధనలను ఉల్లంఘించడ మేనని స్పష్టం చేశారు. మాజీ మంత్రి హరీశ్‌రావు చూపిస్తున్న లేఖ సీడబ్ల్యూసీ అంతర్గత సమాచారం కోసం పంపినది మాత్రమేనని పేర్కొన్నారు. తెలంగాణా రాష్ట్ర జల హక్కులపై ప్రజల్లో గందరగోళం సష్టించేందుకుమిగతా 2లో...





## 38 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

**రైతుల ఖాతాల్లో 9 వేల 300 కోట్ల రూపాయలు జమ**

**వైసీపీ దళారీ వ్యవస్థతో రైతులకు అనేక ఇబ్బందులు**

**పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్**


అమరావతి,**జనవరి 05 (రిపబ్లిక్ న్యూస్)**
రాష్ట్ర వ్యాప్తంగా ఎవరూ ఊహించని విధంగా ఈరోజు కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో భారీ ఎత్తున ధాన్యం కొనుగోలు జరుగుతోందని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. సోమవారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు మిగతా 2లో...

## ఆత్మనిర్భర్ భారత్ దిశగా ఏపీ కీలక మైలురాయి

**విశాఖపట్నం రిఫైనరీ అందుబాటులోకి కొత్త రెసిడ్యూ అప్‌గ్రెడేషన్**

**కేంద్రమంత్రి హర్దీపు సింగ్ పరి ట్వీట్‌కు సీఎం చంద్రబాబు రీ ట్వీట్**

అమరావతి,**జనవరి 05 (రిపబ్లిక్ న్యూస్)**
ఆత్మనిర్భర్ భారత్ దిశగా ఏపీ కీలక మైలురాయి సాధించిందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. విశాఖపట్నం రిఫైనరీ ఆధునికీకరణ ప్రాజెక్టు లో కొత్త రెసిడ్యూ అప్‌గ్రెడేషన్ సదుపాయం అందుబాటులోకి వచ్చిందని పేర్కొన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద మూడు రియాక్టర్లలో ఒకటిగా ఏర్పాటు అయిందని వెల్లడించారు. ప్రాంతీయ ఇంధన అవసరాలకు ఇది సమగ్ర పరిష్కారమని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. సామాజిక, ఆర్థిక అభివృద్ధికి మరింత ఊతమిస్తోందని తెలిపారు. దేశ ఇంధన భద్రత బలోపేతమే లక్ష్యంగా పని చేస్తోందని వివరించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ దూరదృష్టి, నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. మిగతా 2లో...



## ఉమర్ ఖలీద్, షర్జీల్ ఇమామ్‌లకు బెయిల్ నిరాకరణ

(మొదటి పేజీ తరువాయి)

మీరన్ హైదర్ సహా మరో ఆరుగురు నిందితులకు బెయిల్ మంజూరు చేసింది.
జస్టిస్ అరవింద్ కుమార్, జస్టిస్ ప్రసన్న బి. వరాలేలతో కూడిన ధర్మాసనం ఈ తీర్పును వెలువరించింది. ఉమర్ ఖలీద్, షర్జీల్ ఇమామ్‌లకు వ్యతిరేకంగా ప్రాథమిక ఆధారాలున్నాయని, అందువల్ల చట్టవిరుద్ధ కార్యకలాపాల నివారణ చట్టం (ఖూఊాూ) సెక్షన్ 43ఉ(5) కింద బెయిల్ మంజూరు చేయడానికి నిబంధనలు అంగీకరించవని ధర్మాసనం స్పష్టం చేసింది. అల్లర్ల ప్రణాళిక, జన సమీకరణ, వ్యూహాత్మక ఆదేశాలు ఇవ్వడంలో వీరిద్దరి పాత్ర ఉందని ప్రాసిక్యూషన్ సమర్పించిన ఆధారాలు సూచిస్తున్నాయని పేర్కొంది. ఈ కేసులో నిందితులందరి పాత్ర ఒకే స్థాయిలో లేదని, కుట్రలో వారి భాగస్వామ్యాన్ని బట్టి ప్రతి దరఖాస్తును విడివిడిగా పరిశీలించాల్సి ఉంటుందని న్యాయస్థానం అభిప్రాయపడింది. మిగతా నిందితులతో పోలిస్తే ఉమర్, షర్జీల్ పాత్ర భిన్నంగా ఉందని వ్యాఖ్యానించింది.
అంతకుముందు ఢిల్లీ పోలీసుల తరఫున వాదనలు వినిపించిన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, ఈ అల్లర్లు ఆకస్మికంగా జరిగినవి కావని, దేశ సార్వభౌమత్వంపై జరిగిన ఒక ప్రణాళికాబద్ధమైన దాడి అని వాదించారు. విచారణ ఆలస్యానికి నిందితులే కారణమని, వారు సహకరించడం లేదని ఆరోపించారు. గతంలో 2025 సెప్టెంబర్‌లోనూ ఢిల్లీ హైకోర్టు వీరి బెయిల్ పిటిషన్లను తిరస్కరించిన విషయం తెలిసిందే.

## ఓఎన్‌జిఎసి పైపులైన్‌లో గ్యాస్ లీక్

(మొదటి పేజీ తరువాయి)

సమాచారం అందుకున్న ఓఎన్జీసీ టెక్నికల్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలు ఆర్పే పని మొదలు పెట్టారు. మలికిపురం మండలంలో గ్యాస్ లీకేజ్ విషయంపై మంత్రి సుభాష్ ఆరా తీశారు. జిల్లా కలెక్టర్, కంపెనీ ప్రతినిధులతో మాట్లాడారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వెంటనే మంటలను అదుపు చేయాలని ఆదేశించారు. గత ఏడాది ఆగస్టులోనూ ఇదే గ్రామంలో ఓఎన్జీసీ గ్యాస్ పైప్ లీక్ అయ్యింది. ఇక్కడ తరుచూ గ్యాస్ లీక్ అవుతున్న సంఘటనలు జరుగుతుండడంతో గ్రామస్థులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎప్పటికైనా దీని వల్ల తీవ్ర ప్రమాదం జరగొచ్చని, తగిన భద్రతా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. లీకేజీలు కాకుండా చర్యలు తీసుకోవాలని.. లేదంటే గ్రామ ప్రజల ప్రాణాలకు ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్యాస్ లీక్ ఘటనపై మంత్రి అచ్చెన్నాయుడు స్పందించారు. జిల్లా కలెక్టర్, ఎస్పీలతో ఫోన్‌లో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామస్థులను వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని జిల్లా కలెక్టర్‌కి ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం ఓఎన్‌జీసీ సిబ్బంది్గ ÷ర్ ఇంజన్లతో మంటలు కంట్రోల్ చేస్తున్నారు.

## ఆత్మనిర్భర్ భారత్ దిశగా ఏపీ కీలక మైలురాయి

(మొదటి పేజీ తరువాయి)

తూర్పు తీర ప్రాంతం ప్రపంచస్థాయి ర్గి÷ల్గ÷నింగ్ హబ్‌గా అవతరించనుందని పేర్కొన్నారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం 'ఎక్స్'వేదికగా కేంద్రమంత్రి హర్దీప్ సింగ్ పూరి పెట్టిన ట్వీట్‌ను రీట్వీట్ పెట్టారు సీఎం చంద్రబాబు. విశాఖపట్నం ర్గి÷నైరీలో రెసిడ్యూ అప్‌గ్రెడేషన్ ఫెసిలిటీ విజయవంతంగా ప్రారంభమైందని కేంద్రమంత్రి హర్దీప్ సింగ్ పూరి వ్యాఖ్యానించారు. దేశ ఇంధన భద్రత దిశగా భారత్ మరో కీలక మైలురాయి సాధించిందని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని ఈ కీలక మౌలిక వసతి ప్రాజెక్టు ఆత్మనిర్భర్ భారత్‌కు బలమైన అడుగని చెప్పుకొచ్చారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా స్పందించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, సీఎం నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి నాయకత్వంలో ఈ ప్రాజెక్టు అమలు అయిందని వివరించారు. పూర్తిగా దేశీయ సాంకేతికతతో నిర్మితమైన రెసిడ్యూ అప్‌గ్రెడేషన్ ఫెసిలిటీ అత్యాధునిక ఇంజినీరింగ్ అద్భుతమని హర్దీప్ సింగ్ పూరి చెప్పుకొచ్చారు. ప్రపంచంలోనే అత్యంత భారీ ఇంజినీరింగ్ బ్లాక్స్‌లో ఒకటని వెల్లడించారు. రియాక్టర్ల తయారీ, అసెంబ్లింగ్ పూర్తిగా భారత్‌లోనే జరిగిందని వివరించారు. సంవత్సరానికి 3.55 మిలియన్ మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో పనిచేస్తుందని తెలిపారు. ఆధునిక రెసిడ్యూ హైడ్రోక్రాకింగ్ టెక్నాలజీ ద్వారా 93 శాతం దిగువ స్థాయి చమురును విలువైన ఉత్పత్తులుగా మారుస్తుందని అన్నారు. ప్రతి బ్యారెల్‌ను పూర్తిస్థాయిలో వినియోగించి దేశ అభివృద్ధికి ఇంధనంగా వినియోగించవచ్చని తెలిపారు. తూర్పు తీరాన్ని ప్రపంచ స్థాయి రిఫైనింగ్ హబ్‌గా నిలబెట్టే కీలక ప్రాజెక్టు ఇదని వెల్లడించారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో హరీష్ రావుకు ఊరట

(మొదటి పేజీ తరువాయి)

అయితే గతంలోనే తన ఫోన్‌ను ట్యాప్ చేయించా రంటూ మాజీ మంత్రి హరీష్ రావుపై రియల్ ఎస్టేట్ వ్యాపారి చక్రధర్ గౌడ్ పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీనిపై ఎఫ్ఐఆర్ కూడా నమోదు అయ్యింది. దీన్ని సవాల్ చేస్తూ హరీష్ రావు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించగా.. సరైన ఆధారాలు లేనందున ఈ కేసును కొట్టివేస్తూ హైకోర్టు తీర్పునిచ్చింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ తెలంగాణ ప్రభుత్వం సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై సోమవారం సుప్రీంలో విచారణ జరుగగా.. తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పులో జోక్యం చేసుకోబోమని జస్టిస్ బీవీ నాగరత్న ధర్మాసనం తేల్చిచెప్పింది. ఎస్ఎల్పీలో జోక్యం చేసుకునేందుకు సుప్రీం ధర్మాసనం నిరాకరించింది. రాధాకిషన్‌రావు, హరీశ్‌రావులకు వ్యతిరేకంగా ప్రభుత్వం వేసిన పిటిషన్లను సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఈ వ్యవహారంలో గతంలో దాఖలైన పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసినట్లు జస్టిస్ బీవీ నాగరత్న ధర్మాసనం గుర్తుచేసింది. రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన ఆదేశాల్లో జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హరీశ్‌రావు, రాధాకిషన్ రావు ఫోన్ ట్యాపింగ్ చేశారని సిద్దిపేటకు చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి చక్రధర్ గౌడ్ 2024లో పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీనిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు కూడా చేపట్టారు. అయితే ఈ ఎఫ్ఐఆర్‌ను క్వాష్ చేయాలని హరీశ్‌రావు అదే ఏడాది డిసెంబర్ 4న హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ జరిపిన ధర్మాసనం.. ఆ ఎఫ్ఐఆర్‌ను క్వాష్ చేస్తూ గత ఏడాది మార్చి 20వ తేదీన ఆదేశాలిచ్చింది. చక్రధర్ గౌడ్ ఫిర్యాదు ఆధారంగా నమోదైన ఎఫ్ఐఆర్‌పై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మళ్లీ జూన్ 18న సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దీనిపై విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం.. ఆ పిటిషన్లను కొట్టివేసింది.

## జల వివాదాలను సామరస్యంతో పరిష్కరించుకుందాం

(మొదటి పేజీ తరువాయి)

తెలుగు భాషకు ఎంతో ఘనమైన చరిత్ర ఉందని, దేశంలో వందలాది భాషలు ఉన్నప్పటికీ ప్రాచీన హోదా పొందిన ఆరు భాషల్లో తెలుగు ఒకటని గుర్తుచేశారు. హిందీ, బెంగాలీ, మరాఠీ తర్వాత దేశంలో అత్యధికంగా మాట్లాడే నాలుగో భాష తెలుగు అని, ప్రపంచవ్యాప్తంగా సుమారు 10 కోట్ల మంది తెలుగు మాట్లాడుతున్నారని వివరించారు. ఈ మహాసభలకు దాదాపు 40 దేశాల నుంచి ప్రతినిధులు హాజరుకావడం తెలుగు భాష గొప్పతనానికి నిదర్శనమని అన్నారు. ఆధునిక తెలుగు భాషకు పితామహుడైన గిడుగు వెంకట రామ్మూర్తి సేవలను తెలుగు జాతి ఎప్పటికీ మరువలేదని చంద్రబాబు కొనియాడారు. "'నేను తెలుగువాణ్ణి.. నాది తెలుగుదేశం' అని గర్వంగా చాటిచెప్పిన ఏకైక నాయకుడు ఎన్టీఆర్' అని ప్రశంసించారు. 1985లోనే ఎన్టీఆర్ ముందుచూపుతో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయాన్ని హైదరాబాద్‌లో స్థాపించారని గుర్తుచేశారు. ఇప్పుడు అదే స్ఫూర్తితో రాష్ట్ర విభజన తర్వాత రాజమహేంద్రవరంలో తెలుగు వర్సిటీని ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు.
మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని భాషను సులభంగా పరిరక్షించుకోవచ్చని చంద్రబాబు సూచించారు. "ప్రస్తుతం ఎన్నో కొత్త యాప్‌లు అందుబాటులోకి వచ్చాయి. మనం తెలుగులో మాట్లాడితే చాలు, అవి సమాధానం చెబుతున్నాయి. టైప్ చేయడం రాని వారు కూడా సాంకేతికత సాయంతో భాషను వినియోగించుకునే సౌలభ్యం ఏర్పడింది" అని వివరించారు.
తెలుగు భాష, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు,




వాటిని భావి తరాలకు అందించేందుకు ఇలాంటి మహాసభలు ఎంతో దోహదపడతాయని ఆయన అభిప్రాయపడ్డారు. జనవరి 3న ప్రారంభమైన ఈ మహాసభలు మూడు రోజుల పాటు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ప్రపంచ నలుమూలల నుంచి తెలుగు భాషాభిమానులు, ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

**జల వివాదాలను సామరస్యంతో పరిష్కరించుకుందాం: ఏపీ సీఎం చంద్రబాబు**

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య ఉన్న నదీ జలాల పంపకాల వివాదాలను సామరస్యపూర్వకంగా పరిష్కరించుకుందామని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య సహకారం అవసరమని, ఐక్యంగా ఉంటేనే దేశంలో అగ్రస్థానానికి చేరుకోగలమని ఆయన అన్నారు. సోమవారం గుంటూరులో జరిగిన మూడో ప్రపంచ తెలుగు మహాసభల్లో ఆయన ప్రసంగించారు. పోలవరం-నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టును ఆపాలంటూ తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించిన నేపథ్యంలో చంద్రబాబు వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.
ప్రతి ఏటా 3,000 టీఎంసీల గోదావరి జలాలు సముద్రంలో వృథగా కలుస్తున్నాయని, గతేడాది కృష్ణా, గోదావరి నుంచి ఏకంగా 6,282 టీఎంసీల నీరు సముద్రంపాలైందని చంద్రబాబు గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్‌లోని నదులన్నింటినీ అనుసంధానం చేయాల్సిందేనని, కృష్ణా-గోదావరి నదుల అనుసంధానం ప్రాజెక్టును కచ్చితంగా పూర్తి చేస్తామని ఆయన స్పష్టం చేశారు.
గోదావరిలో పుష్కలంగా ఉన్న నీటిని తెలంగాణ వినియోగించుకుని కాళేశ్వరం ప్రాజెక్టు కట్టుకున్నప్పుడు కూడా ఆంధ్రప్రదేశ్ ఎలాంటి అభ్యంతరం చెప్పలేదని అన్నారు. తెలుగు ప్రజలంతా ఐక్యంగా ఉండాలన్నదే తన ఆకాంక్ష అని, రెండు రాష్ట్రాల మధ్య నీటి వివాదాలను శాశ్వతంగా పరిష్కరించడమే తన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎన్టీ రామారావు అనేక ప్రాజెక్టులు చేపట్టి సాగునీటి వ్యవస్థకు బాటలు వేశారని చంద్రబాబు కొనియాడారు. నాగార్జున సాగర్ జలాలను సద్వినియోగం చేసుకునేందుకు ఎన్టీఆర్ ఎస్-ఎల్‌బీసీ, ఎస్ఆర్‌బీసీ కాలువలు నిర్మించారని గుర్తుచేశారు. ఆ తర్వాత తాను ముఖ్యమంత్రిగా కల్వకుర్తి, నెట్టెంపాడు వంటి ప్రాజెక్టులను పూర్తి చేశానని తెలిపారు. కృష్ణా డెల్టా ఆధునికీకరణతో నీటిని ఆదా చేసి, తెలంగాణకు 20 టీఎంసీల నీటిని కేటాయించి భీమా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును పూర్తి చేశామని వివరించారు. గోదావరి నదిపై అలీ సాగర్, దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలను కూడా చేపట్టామని తెలిపారు.

## 38 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

(మొదటి పేజీ తరువాయి)

అన్నది ఓ చరిత్ర అని చెప్పుకొచ్చారు. రాష్ట్ర చరిత్రలో ఇలాంటిది ఏనాడూ జరగలేదని
తెలిపారు. ఈరోజు వరకు రాష్ట్ర వ్యాప్తంగా 38 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని వెల్లడించారు. క్షేత్రస్థాయిలో వైసీపీ ప్రభుత్వం దళారీ వ్యవస్థను పెట్టి రైతులను అనేక ఇబ్బందులు పెట్టిందని ఈరోజుకీ రైతులు చెబుతున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి జగన్మోహన్ రెడ్డి నేర్చుకోవాలని హితవుపలికారు. గత వైసీపీ ప్రభుత్వంలో రైతాంగం సంక్రాంతి, ఉగాది కూడా జరుపుకోలేని పరిస్థితి ఏర్పడిందని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం వచ్చాక అన్ని పండగలను రాష్ట్రంలో రైతులు సంతోషంగా జరుపుకుంటున్నారన్నారు. గతంలో 6 నెలలు, 9 నెలల వరకు రైతులకు పేమెంట్లు చేసేవారు కాదని.. రైతుల ప్రభుత్వం మాదని అబద్దాలు చెప్పుకుంటూ



పరిపాలించారని వ్యాఖ్యలు చేశారు. పరిపాలన చేతకాక వ్యవస్థను దుర్మార్గంగా వారి స్వలాభం కోసం ఉపయోగించు కున్నారని మంత్రి నాదెండ్ల మనోహర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ ఖరీఫ్‌లో 9 వేల 300 కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో 24 గంటల్లోపే జమచేశామని చెప్పారు. ఇది ఎవరు ఊహించిన విధంగా చేశామని మంత్రి అన్నారు. క్షేత్రస్థాయిలో రైతులకు ఒక భద్రత ఒక నమ్మకాన్ని కూటమి ప్రభుత్వం కలిగించిందన్నారు. రైతులు ధైర్యంగా ప్రభుత్వానికి ధాన్యాన్ని అమ్ముకోగలం అనే నమ్మకాన్ని కూటమి ప్రభుత్వంలో కల్పించామని తెలిపారు. రైస్ మిల్లర్స్ ఎవరైనా పొరపాట్లు చేస్తే ఖచ్చితంగా వారి పైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి ఎప్పుడైనా ఆరు నెలలలోపు రైతాంగానికి డబ్బులు వేశారా అని ప్రశ్నించారు. ధాన్యం కొనుగోలు చేసి బకాయిలు వదిలేసి వెళ్ళిపోయే వారని విమర్శించారు. జగన్మోహన్ రెడ్డి చేసిన బకాయిలు 16 వందల 74 కోట్ల రూపాయలను కూటమి ప్రభుత్వం వచ్చాక రైతాంగానికి బకాయిలు తీర్చిందని తెలిపారు.
-------------

## 'పోలవరం-నల్లమల'ను అడ్డుకుంటాం

(మొదటి పేజీ తరువాయి)

బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న ఆరోపణలు అర్ధరహితమని కొట్టి పారేశారు. పోలవరం-నల్లమల ప్రాజెక్ట్‌ను వ్యతిరేకిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీఆర్ఎంబీ, పోలవరం ప్రాజెక్ట్ అథారిటీతో పాటు కేంద్ర జలసంఘం, పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖ, కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖలకు లేఖలు రాసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.
రాష్ట్ర ప్రభుత్వ అభిప్రాయంతోపైన పేర్కొన్న సంస్థలన్నీ ఏకీభవించాయని పేర్కొన్నారు. డిసెంబర్ 4న కేంద్ర జల సంఘం రాష్ట్ర ప్రభుత్వానికి రాసిన లేఖనే ఇందుకు నిదర్శనమన్నారు. తెలంగాణతో పాటు మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలు కూడా వ్యతిరేకిస్తున్నాయని గుర్తు చేశారు. ప్రాజెక్ట్‌ను వ్యతిరేకిస్తూ సుప్రీంకోర్టులో పోరాటం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణా ప్రాంత ప్రయోజనాలను కాపాడేందుకు సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్విని నియమించిందని తెలిపారు. సోమవారం జరగాల్సిన వాయిదాలు వచ్చే సోమవారానికి (జనవరి 12) వాయిదా పడ్డాయనీ, రిట్ పిటిషన్‌ను సూట్ పిటిషన్‌గా మార్చి దాఖలు చేయాలని కోర్టు సూచించినట్టు తెలిపారు. వచ్చే సోమవారం జరగనున్న వాదనలకు స్వయంగా తానే హాజరై మళ్ళీ స్టే ఆర్డర్ కోరతానని మంత్రి వివరించారు. ఈ విషయంపై రానున్న రెండు రోజుల్లో న్యాయవాదులతో ప్రత్యేకంగా మరో సమావేశం నిర్వహించి రాష్ట్ర ప్రయోజనాల పరిరక్షణకు అనుసరించాల్సిన వ్యూహాన్ని రూపొందిస్తామన్నారు.
రాయలసీమ ఎత్తిపోతల పథకం పనులను నిలువరించడంలో విజయం సాధించామని పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాతే ఈ పథకానికి బ్రేక్ పడిన విషయాన్ని తెలంగాణా సమాజం గుర్తుంచుకోవాలన్నారు. కొత్తగా ఏర్పడ్డ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ పాలకులు జల వనరుల నిర్వహణలో ఘోరంగా విఫలమయ్యారని మంత్రి మండిపడ్డారు. వారి పాలనలో మాటలకు చేతలకు ఎక్కడా పొంతన లేదని విమర్శించారు. పాలమూరు ఎత్తిపోతల పథకాన్ని జూరాల నుంచి శ్రీశైలానికి, తుమ్మిడిహట్టి నుండి మేడిగడ్డకు కాళేశ్వరం ఎత్తిపోతల పథకాన్ని రీ-డిజైన్ చేయడం వంటి నిర్ణయాలు తెలంగాణా భవిష్యత్ తరాల మీద మోయలేని భారాన్ని గత ప్రభుత్వం మోపిందని విమర్శించారు. తమపై ఎవరెన్ని విమర్శలు చేసినా రాష్ట్రానికి న్యాయంగా రావాల్సిన నీటి వాటాలను సాధించి తీరుతామని మంత్రి ఉత్తమ్ స్పష్టం చేశారు.

## జ్ఞాన ఆధారిత సమాజ నిర్మాణంలో యూనివర్సిటీలదే కీలకపాత్ర

.
అందుకే సవాళ్లతో కూడిన విద్యాశాఖను తీసుకున్నానని తెలిపారు. రాష్ట్రంలోని ఉన్నత విద్యలో ప్రధానంగా ఐదు అంశాలపై దృష్టి సారించాలని వీసీలకు దిశానిర్దేశం చేశారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా పాఠ్యాంశాల్లో మార్పులు తీసుకురావాలని, విద్యార్థులకు ఇంటర్న్‌షిప్‌లు, ప్లేస్‌మెంట్‌లు పెంచి ఉపాధి అవకాశాలు మెరుగుపరచాలని సూచించారు.
cడిగ్రీలు పూర్తిచేసినా ఉద్యోగం రాక మన విద్యార్థులు అమీర్‌పేటలో శిక్షణ పొందితే కానీ ఉద్యోగం సాధించలేకపోతున్నారు. ఇది విద్యార్థుల వైఫల్యం కాదు, మన సంస్థల వైఫల్యంc అని మంత్రి లోకేశ్ అన్నారు. పరిశోధనలు కేవలం ప్రచురణలకే పరిమితం కాకుండా సమాజానికి ఉపయోగపడేలా ఉండాలన్నారు. ప్రతి వారం విద్యార్థులతో నేరుగా మాట్లాడేందుకు ఃఓపెన్ హౌస్ః నిర్వహించాలని వీసీలను కోరారు. అందరి కృషితో రాష్ట్రంలోని ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను ప్రపంచస్థాయి సంస్థలుగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని లోకేశ్ స్పష్టం చేశారు.
ఉన్నత విద్యలో 5 సవాళ్లు
ప్రస్తుతం ఉన్నత విద్యారంగం ఐదు ప్రధాన సవాళ్లను ఎదుర్కొంటోందని మంత్రి లోకేశ్ విశ్లేషించారు.
1. బోధన-అవసరాల మధ్య అంతరం: పరిశ్రమల అవసరాలకు, మనం బోధిస్తున్న పాఠ్యాంశాలకు మధ్య తీవ్ర వ్యత్యాసం ఉంది. దీనివల్ల మన డిగ్రీలకు అంతర్జాతీయంగా డిమాండ్ తగ్గుతోంది. ప్రపంచ ప్రఖ్యాత స్టాన్‌ఫర్డ్ యూనివర్సిటీ సైతం ఎప్పటికప్పుడు తమ పాఠ్యాంశాలను పూర్తిగా మారుస్తోందని, మనం కూడా కాలానుగుణంగా సిలబస్‌ను నవీకరించాలని సూచించారు.
2. ఉద్యోగావకాశాలు లేని డిగ్రీలు: ఇంటర్న్‌షిప్‌లు, ప్లేస్‌మెంట్ వ్యవస్థలు సరిగా లేకపోవడంతో మన డిగ్రీలకు విశ్వసనీయత కొరవడుతోంది. మన వర్సిటీల నుంచి పట్టభద్రులైన విద్యార్థులు ఉద్యోగాలు సాధించలేకపోతుండగా, అమీర్‌పేటలో నాలుగు నెలల శిక్షణతో ఉద్యోగాలు పొందుతున్నారని, ఇది విద్యార్థుల వైఫల్యం కాదని, మన విద్యాసంస్థల వైఫల్యమని స్పష్టం చేశారు.
3. ప్రయోజనం లేని పరిశోధనలు: పరిశోధనలు కేవలం ప్రచురణలకే పరిమితం కాకుండా, సమాజానికి ఉపయోగపడే ఆవిష్కరణలుగా మారాలి. నీటికొరత, వాతావరణ మార్పులు వంటి సమస్యలకు వర్సిటీలు పరిష్కారాలు చూపాలి.
4. పరిపాలనా భారం: అధ్యాపకులు, వీసీలు బోధన కంటే పరిపాలనపైనే ఎక్కువ సమయం వెచ్చిస్తున్నారు. ఈ పాత పద్ధతులు వీడి, అకడమిక్ ప్రమాణాలపై దృష్టి సారించాలి.
5. విద్యార్థుల అనుభవంలో లోపాలు: విద్యార్థులకు సరైన మార్గదర్శకత్వం, మానసిక మద్దతు కొరవడుతోంది. దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది.



భవిష్యత్ కార్యాచరణ ఇదే
ఈ సవాళ్లను అధిగమించేందుకు పాత పద్ధతులను విడనాడి, విద్యావ్యవస్థను పూర్తిగా ప్రక్షళన చేయాలని లోకేశ్ పిలుపునిచ్చారు. రాబోయే పదేళ్లలో రానున్న ఉద్యోగాల్లో 80 శాతం ఇప్పటికి తెలియని రంగాల్లోనే ఉంటాయని, అందుకు తగ్గట్టుగా యువతను సిద్ధం చేయాలన్నారు. పరిశ్రమలతో అనుసంధానం పెంచి, ఇంటర్న్‌షిప్‌లు, అప్రెంటిస్‌షిప్‌లను తప్పనిసరి చేయాలన్నారు. వర్సిటీలు ఆర్థిక స్వావలంబన సాధించేందుకు పూర్వ విద్యార్థుల నెట్‌వర్క్‌ను వినియోగించుకోవాలని, ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇందుకు చక్కటి ఉదాహరణ అని తెలిపారు.
ఈ సమావేశంలో హెచ్ఆర్‌డీ కార్యదర్శి కోన శశిధర్, ఉన్నత విద్యామండలి ఛైర్మన్ _.మధుమూర్తి, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బుడితి రాజశేఖర్ పాల్గొన్నారు.

## దేవుడిని కూడా వదలకపోవడం దారుణం

(మొదటి పేజీ తరువాయి)

ప్రముఖ శబరిమల ఆలయంలో బంగారం అదృశ్యం వ్యవహారంపై దర్యాప్తు జరుగుతోంది. 2019లో బంగారం పూత పూసిన రాగి రేకులను ఎలక్ట్రో ప్లేటింగ్ కోసం స్మార్ట్ క్రియేషన్స్ సంస్థకు అప్పగించారని కేరళ హైకోర్టుకు సిట్ వెల్లడించింది. ఆ ప్లేట్ల మొత్తం బరువు 42.100 కేజీలు కాగా ఎలక్ట్రోప్లేట్రింగ్ పక్రియ పూర్తయిన తర్వాత వాటిపై ఉండే బంగారంలో కొంత అదృశ్యమైంది. ఈ కేసులో ప్రధాన నిందితుడు ఉన్నికృష్ణన్ పొట్టి దానిని ప్రైవేటుగా మళ్లించాడని ఆరోపించింది. ఎలక్ట్రోప్లేట్రింగ్ అనంతరం ఉన్నికృష్ణన్ తనకు 474.90 గ్రాముల బంగారం ఇచ్చాడని గోవర్ధన్ అనే మరో నిందితుడు తెలియజేసి ఆమేరకు సిట్‌కు ఇప్పటికే బంగారం అప్పగించాడు. ఈ కేసు విచారణలో భాగంగా గతంలో బోర్డు మాజీ సభ్యుడు శంకర్‌దాస్‌పై కేరళ హైకోర్టు తీవ్రవ్యాఖ్యలు చేసింది. నేరపూరిత కుట్ర ఆరోపణల నుంచి తప్పించుకోలేరని మండిపడింది. హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వుల్లో తనకు వ్యతిరేకంగా ఉన్న తీవ్ర వ్యాఖ్యలను తొలగించాలని కోరుతూ తాజాగా అతడు సుప్రీంకోర్టు (÷ూబూస।ప। అనీబీసబి)ను ఆశ్రయించారు. అయితే న్యాయస్థానం ఆ పిటిషన్‌ను తోసిపుచ్చింది. ఇక ఈ కేసులో దర్యాప్తు పూర్తిచేయడానికి సిట్‌కు కేరళ హైకోర్టు మరో ఆరువారాల గడువు ఇచ్చింది. జనవరి 19న ప్రత్యేక దర్యాప్తు బృందం మధ్యంతర నివేదికను న్యాయస్థానానికి సమర్పించనుంది.
------

## అమెరికా ఉపాధ్యక్షుడు వాన్స్ నివాసంపై దాడి

(మొదటి పేజీ తరువాయి)

వాషింగ్టన్,జనవరి5(ఆర్ఎన్ఎ): అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ నివాసంపై దాడి జరిగింది. ఒహాయోలోని ఆయన నివాసంపై సోమవారంనాడు ఈ దాడి జరిగింది. ఈ ఘటనకు సంబంధించి ఒక వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. దాడి జరిగిన సమయంలో జేడీ వాన్స్, ఆయన కుటుంబ సభ్యులు ఇంట్లో లేరని మీడియా కథనాలు వెల్లడించాయి. ఈ దాడిలో ఆయన ఇంటి అద్దాలు పగిలాయి. వాన్స్, ఆయన కుటుంబ సభ్యులను లక్ష్యంగా చేసుకుని ఈ దాడి చేశారా, వేరే కారణం ఏదైనా ఉందా అనే దానిపై విచారణ జరుగుతోంది. ఈ ఘటనపై ఉపాధ్యక్షుడు కానీ, వైట్ హౌస్ కానీ వెంటనే స్పందించలేదు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888



# 'మన మిత్ర' వాట్సాప్ గవర్నెన్స్‌లో ఎఫ్ఐఆర్ డౌన్‌లోడ్ సౌకర్యం

**పోలీస్ స్టేషన్‌కు వెళ్లకుండానే ఎఫ్ఐఆర్ ప్రతిని పొందవచ్చు -డిఐజి, కర్నూలు జిల్లా ఇన్‌చార్జ్ ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్**

**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జనవరి 5)**



ప్రజలకు మరింత సులభమైన, వేగవంతమైన మరియు పారదర్శకమైన పోలీసు సేవలు అందించాలనే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన వాట్సాప్ గవర్నెన్స్ సేవ 'మన మిత్ర' ద్వారా ఇకపై ఎఫ్ఐఆర్ ప్రతిని పోలీస్ స్టేషన్‌కు వెళ్లకుండానే డౌన్‌లోడ్ చేసుకునే సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకువచ్చినట్లు డిఐజి, కర్నూలు జిల్లా ఇన్‌చార్జ్ ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ తెలిపారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రతి ఎఫ్ఐఆర్ నమోదు అనంతరం ఫిర్యాదుదారులు తమ ఎఫ్ఐఆర్ ప్రతిని 'మన మిత్ర' వాట్సాప్ గవర్నెన్స్ సేవ ద్వారా సులభంగా పొందే విధంగా చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు జిల్లా పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్లకు స్పష్టమైన సూచనలు జారీ చేసినట్లు పేర్కొన్నారు. ఈ సేవల ద్వారా ప్రజల సమయం ఆదా కావడంతో పాటు పోలీసు సేవల్లో మరింత పారదర్శకత పెరుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రజలకు సౌకర్యవంతమైన సేవలు అందించడంలో 'మన మిత్ర' వాట్సాప్ గవర్నెన్స్ కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు.

ఎఫ్ఐఆర్ డౌన్‌లోడ్ విధానం :

ఫిర్యాదుదారు 95523 00009 నంబర్‌ను తన మొబైల్‌లో సేవ్ చేసుకుని వాట్సాప్‌లో హాయ్ అని పంపాలి.

మెనూ నుండి పోలీస్ సర్వీస్ డౌన్లోడ్ ఎఫ్ఐఆర్ ఎంపిక చేసుకోవాలి.

అవసరమైన వివరాలను నమోదు చేస్తే వెంటనే ఎఫ్ఐఆర్ ప్రతిని డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

జిల్లా పరిధిలోని అన్ని పోలీస్ అధికారులు ఈ సేవపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని ఆదేశించినట్లు తెలిపారు. ప్రజలు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిఐజి, కర్నూలు జిల్లా ఇన్‌చార్జ్ ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ విజ్ఞప్తి చేశారు.

# భక్తి పరవశం – శ్రీ నీలకంఠేశ్వర స్వామి మహా రథోత్సవం

## -పాల్గొన్న శ్రీమతి బుట్టా రేణుక

**ఎమ్మిగనూరు, జనవరి, 5,(రిపబ్లిక్ న్యూస్):**







పట్టణంలోని చారిత్రాత్మక తెరుబజారు నందు నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ నీలకంఠేశ్వర స్వామి మహా రథోత్సవం అపూర్వ వైభవంతో, ఆధ్యాత్మిక కాంతులతో, భక్తుల హృదయాలను పరవశింపజేస్తూ కన్నుల పండుగగా ఘనంగా జరిగింది.హర హర మహాదేవా ఓం నమః శివాయ" నామస్మరణల మధ్య మహారథం సాగిన ప్రతి క్షణం దివ్యానుభూతిని కలిగించింది.ఈ పవిత్ర వేడుకలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు పార్లమెంట్ సమన్వయకర్త, మాజీ ఎంపీ శ్రీమతి బుట్టా రేణుక గారు, రాష్ట్ర యువజన విభాగ ఉపాధ్యక్షులు శ్రీ బుట్టా ప్రతుల్ గారు పాల్గొని, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి దివ్య ఆశీస్సులు స్వీకరించారు.ఈ సందర్భంగా శ్రీమతి బుట్టా రేణుక గారు ఎమ్మిగనూరు నియోజకవర్గ ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, శాంతి, సౌఖ్యం, సమృద్ధి కలగాలని, రైతులు, యువత, మహిళలు, విద్యార్థులు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని మహాదేవుని చరణాల వద్ద ప్రార్థించారు.భక్తి, విశ్వాసం, సంప్రదాయాల సమ్మేళనంగా జరిగిన ఈ మహా రథోత్సవం ఎమ్మిగనూరు చరిత్రలో చిరస్థాయిగా నిలిచే దివ్య ఘట్టంగా మారింది ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా

# యువత ఐక్య ఉద్యమానికి సిద్ధం కావాలి

**రాయలసీమ యంగ్ కమ్యూనిస్టుల సదస్సులో వక్తల పిలుపు**







**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జనవరి 5)**



ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా యువత ఐక్య ఉద్యమానికి సిద్ధం కావాలని ఏఐవైఎఫ్ నాయకులు పిలుపునిచ్చారు. కర్నూలు హార్ట్ ఫౌండేషన్‌లో ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కామ్రేడ్_. శ్రీనివాసులు అధ్యక్షతన నిర్వహించిన రాయలసీమ జిల్లాల యంగ్ కమ్యూనిస్టుల సదస్సు ఘనంగా జరిగింది.ఈ సదస్సులో ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పర్చూరి రాజేంద్రబాబు, రాష్ట్ర అధ్యక్షులు మురజాడ యుగంధర్, రాష్ట్ర ఆర్గనైజేషన్ కార్యదర్శి గండాల సంతోష్ కుమార్, సిపిఐ జిల్లా కార్యదర్శి బి. గిడ్డయ్య ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా పర్చూరి రాజేంద్రబాబు మాట్లాడుతూ, యువత దేశ భవిష్యత్తే కాకుండా సామాజిక మార్పుకు ప్రధాన శక్తి అని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యఉలౌకిక విలువలను కాపాడుతూ నిరుద్యోగం, విద్యఉఆరోగ్య రంగాల సమస్యలు, రైతుఉకార్మిక హక్కుల కోసం యువత ఐక్యంగా పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

శతాబ్దకాలంగా కమ్యూనిస్టు ఉద్యమం శ్రమజీవుల పక్షన నిలబడి అనేక చారిత్రాత్మక పోరాటాలు నడిపిందని, ఆ ఉద్యమ వారసత్వాన్ని యువత కొనసాగించాల్సిన అవసరం ఉందన్నారు. సమాజంలో పెరుగుతున్న అసమానతలు, కార్పొరేట్ దోపిడి, సంక్షమ రంగాల వాణిజ్యీకరణకు వ్యతిరేకంగా విస్తృత ప్రజా ప్రతిఘటన అవసరమని స్పష్టం చేశారు.సిపిఐ జిల్లా కార్యదర్శి బి. గిడ్డయ్య మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న విద్యార్థి, యువజన, రైతు, మహిళా వ్యతిరేక విధానాలు దేశ భవిష్యత్తును తీవ్రంగా దెబ్బతీస్తున్నాయని విమర్శించారు. విద్య వాణిజ్యీకరణ, ఫీజుల పెంపు, నిరుద్యోగ సమస్యపై నిర్లక్ష్యం, రైతులకు కనీస మద్దతు ధరలు లేకపోవడం, మహిళల భద్రతఉఉపాధిఉవిద్య అంశాల్లో ప్రభుత్వ వైఫల్యం స్పష్టంగా కనిపిస్తున్నదని అన్నారు. కార్పొరేట్ అనుకూల విధానాలకు వ్యతిరేకంగా విస్తృత ఐక్య పోరాటాలు అవసరమని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి జి. నాగరముడు, సిపిఐ కర్నూలు నగర కార్యదర్శి పి. రామకృష్ణారెడ్డి, అన్నమయ్య జిల్లా కార్యదర్శి జక్కల వెంకటేశ్, కడప జిల్లా అధ్యక్షులు ప్రభాకర్, కర్నూలు జిల్లా అధ్యక్షులు ఈ. శ్రీరాములు, అనంతపురం జిల్లా అధ్యక్షులు కావలి కోట్రేష్, మహిళా సమైక్య నగర కార్యదర్శి వి. భారతి, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షఉకార్యదర్శులు సోమన్న, షాపూర్ భాషా, జిల్లా నాయకులు రంగస్వామి, శరత్ కుమార్ పాల్గొన్నారు. అలాగే ఏఐవైఎఫ్ కర్నూలు జిల్లా నాయకులు రాజు, అంజిత్ రాజు, పృధ్వి, నగర నాయకులు నాగరాజు, చంటి, శ్రీకాంత్, కృష్ణ, అఖిలు, రవి, రసూల్, హుస్సేన్, భాష, వీరయ్య, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.అలాగే జనవరి 18న ఖమ్మంలో జరగనున్న సిపిఐ శత జయంతి ఉత్సవాల ముగింపు సభకు యువత పెద్ద ఎత్తున హాజరుకావాలని నాయకులు పిలుపునిచ్చారు.

# పారిశుద్ధ్యం మరింత మెరుగుపరచాలి

**బళ్ళారి చౌరస్తా పరిసర కాలనీల్లో పనుల పరిశీలన చేసిన నగరపాలక కమిషనర్ పి. విశ్వనాథ్**

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జనవరి 5)**





నగరంలో పారిశుద్ధ్యాన్ని మరింత మెరుగుపరచాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ సంబంధిత సిబ్బందికి ఆదేశించారు. సోమవారం బళ్ళారి చౌరస్తా పరిసర ప్రాంతాల్లోని పలు కాలనీల్లో ఆయన పారిశుద్ధ్య పనులను స్వయంగా పరిశీలించారు.

ప్రతిరోజు మధ్యాహ్నం తరువాత పూడికతీత పనులు పూర్తిగా జరిగేలా చర్యలు తీసుకోవాలని, వారానికి కనీసం ఒక్కసారి ప్రతి వీధిలో పూడికలు తొలగించేలా ప్రణాళికాబద్ధంగా పని చేయాలని కమిషనర్ సూచించారు. అలాగే రహదారులపై లేదా డ్రైనేజీ కాలువల్లో చెత్త వేస్తున్న వారిని గుర్తించి ముందుగా హెచ్చరించాలని, అవసరమైతే చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

ఈ కార్యక్రమంలో శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు అనిల్, దామోదర్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# రమణీయంగా శ్రీనీలకంఠేశ్వర స్వామి రథోత్సవం

**ఎమ్మిగనూరు, జనవరి, 5,(రిపబ్లిక్ న్యూస్):**
ఎమ్మిగనూరు పట్టణంలో శ్రీనీలకంఠేశ్వర స్వామి రథోత్సవం సోమవారం భక్తిశ్రద్ధలతో రమణీయంగా జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గుడిసి కృష్ణమ్మ, ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి, మంత్రాలయం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి ఎన్. రాఘవేంద్ర రెడ్డి తనయుడు ఎన్. రాజా రెడ్డి, వైసిపి జిల్లా సమన్వయకర్త బుట్టా రేణుక, ఎమ్మిగనూరు వైసీపీ ఇన్చార్జ్ రాజారెడ్డి, మురహరి రెడ్డి, రుద్ర గౌడు, తెలుగుదేశం జిల్లా మాజీ అధ్యక్షులు పాలకుర్తి తిక్క రెడ్డి, పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించి దివ్య ఆశీస్సులు పొందిన వీరు, ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఆలయ కమిటీ సభ్యులు, టీడీపీ నాయకులు,వైసిపీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పాత కక్షలతో ఇద్దరి దారుణ హత్య





**ఎమ్మిగనూరు, జనవరి, 5,(రిపబ్లిక్ న్యూస్):** కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు మండలం కంధనాతిలో పాత కక్షల నేపథ్యంలో సోమవారం వెంకటేశ్, పరమేశ్ అనే ఇద్దరు వ్యక్తులు దారుణ హత్యకు గురయ్యారు. ఈ దాడిలో గోవింద్ అనే మరో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రత్యర్థులు వేటకొడవళ్లతో దాడి చేసి ఈ హత్యలకు పాల్పడినట్లు సమాచారం. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. మరింత సమాచారం తెలియాల్సి ఉంది

# శ్రీ నీలకంఠేశ్వర స్వామి మహా రథోత్సవంలో ఎమ్మెల్యే



**ఎమ్మిగనూరు, జనవరి, 5,(రిపబ్లిక్ న్యూస్):**





లక్షలాది భక్తులు హాజరైన ఈ రథోత్సవం అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక ఉత్సాహంతో సాగింది. ప్రత్యేక ఆకర్షణగా డ్రోన్ ద్వారా పుష్పవర్షం కురిపించగా, భక్తులు పరవశించి స్వామివారి నామస్మరణతో జాతర ప్రాంగణం మార్మోగింది.రథోత్సవం అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారు భక్తులు, ప్రజలతో కలిసి స్వామివారి కృపతో అందరికీ ఆరోగ్యం, శాంతి, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షస్తూ జాతర శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలతో మమేకమై, శ్రీ నీలకంఠేశ్వర స్వామి ఆశీస్సులతో ఎమ్మిగనూరు మరింత అభివృద్ధి చెందాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కర్నూలు పార్లమెంట్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, మంత్రాలయం ఇంచార్జ్, పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా జి భీమిరెడ్డి జన్మదిన వేడుకలు





**మంత్రాలయం, జనవరి ,5 (రిపబ్లిక్ న్యూస్) :** మండలం లోని బస్సాపురం గ్రామం లో మంత్రాలయం వైసిపి మండల అధ్యక్షులు జి భీమిరెడ్డి జన్మదిన వేడుకలు అభిమానులు, కార్యకర్తలు మధ్య ఘనంగా జరుపుకున్నారు.సోమవారం మండల అధ్యక్షులు జి. భీమారెడ్డి, కార్యకర్తల మధ్యలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. వెఎస్సార్ సీపి నాయకులు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆదర్శప్రాయులు.. అనంత వెంకటరెడ్డి

**నేటి తరానికి 'అనంత జీవితం' స్ఫూర్తిదాయకం -అనంత వెంకటరెడ్డి ఆశయాలను కొనసాగిస్తాం -26వ వర్ధంతిలో ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు**









**అనంతపురం ప్రతినిధి, జనవరి 05,(రిపబ్లిక్ న్యూస్):** కరువుకు నిలయంగా ఉన్న అనంతపురం జిల్లాలో రైతాంగ సమస్యల పరిష్కారానికి అనంత వెంకటరెడ్డి చేసిన కృషి మరువలేనిదని పలువురు నాయకులు తెలిపారు. అనంతపురం జిల్లా రాజకీయ చరిత్రలో సుదీర్ఘ కాలం ప్రజాప్రతినిధిగా పని చేసిన అనంత వెంకటరెడ్డి జీవితం స్ఫూర్తిదాయకమని.. నేటి తరానికి ఆయన ఆదర్శప్రాయులని కొనియాడారు. సోమవారం అనంత వెంకటరెడ్డి 26వ వర్ధంతి సందర్భంగా ప్రజాప్రతినిధులు, వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అనంత అభిమానులు ఘనంగా నివాళి అర్పించారు. ముందుగా అనంతపురం ప్రభుత్వ సర్వజనాస్పత్రి ఎదుట ఉన్న అనంత వెంకటరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. జోహార్.. అనంత వెంకటరెడ్డి అంటూ నినాదాలు చేశారు. అనంతరం సర్వజనాస్పత్రి వద్ద అన్నదానం చేపట్టారు. ఆ తర్వాత బుక్కరాయసముద్రం మండలం రోటరీపురం వద్ద ఉన్న ఘాట్‌కు వెళ్లి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా అనంత వెంకటరెడ్డి చేసిన సేవలను మాజీ మంత్రి సాకే శైలజానాథ్, ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, ఎమ్మెల్సీ మంగమ్మ, జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ, వైసీపీ బీసీ సెల్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్, పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర అధ్యక్షులు వెన్నపూస రవీంద్రారెడ్డి, మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్, వైసీపీ సీనియర్ నేత కేవీ రమణ కొనియాడారు. రాయలసీమ ప్రాంతం అంతా స్మరించుకోదగ్గ గొప్ప నాయకుడు అనంత వెంకటరెడ్డి అని తెలిపారు. ఈ రోజు కరువు నివారణ చర్యలు జిల్లాలో చేపడుతున్నారంటే దానికి ఆద్యులు అనంత వెంకటరెడ్డి అని గుర్తు చేశారు. హంద్రీనీవా సాధన కోసం అనంత వెంకటరెడ్డి అహర్నిశలు కృషి చేశారని తెలిపారు. అందుకోసమే వైఎస్ రాజశేఖరరెడ్డి హంద్రీనీవా పథకానికి అనంత వెంకటరెడ్డి పేరు పెట్టారని, కానీ నేడు కూటమి ప్రభుత్వం అనంత వెంకటరెడ్డి పేరును తొలగించిందని విమర్శించారు. తొలి తరం సాగునీటి ప్రాజెక్టుల ఉద్యమ రథసారధి అనంత వెంకటరెడ్డి అని, అప్పులు బాధ తాళలేక చుక్కనీరు లేక రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితుల్లో అందరినీ కలుపుకుని ఉద్యమం చేశారని గుర్తు చేశారు. నిజాయితీ, విలువలతో కూడిన రాజకీయం చేసిన మనిషి ఈ ప్రాంతంలో పుట్టినందుకు మనమంతా గర్వపడాలని తెలిపారు. అనంత వెంకటరెడ్డి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా ఉండారన్నారు. అత్యంత వెనుకబడిన ప్రాంతాలకు ఆయన చేసిన కృషి ఎనలేనిదని, ఆయన చరిత్రలో నిలిచిపోతారని పేర్కొన్నారు. ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీగా సుదీర్ఘ రాజకీయాల్లో ఉండి రాయలసీమ ప్రాంత సమస్యల పరిష్కారం కోసం పాటుపడ్డారన్నారు. నేటితరం రాజకీయ నాయకులకు ఆయన స్ఫూర్తిదాయులని తెలిపారు.

**ప్రజాసేవే పరమావధిగా రాజకీయాలు : అనంత**

రాజకీయాలంటే పదవులు అనుభవించడం, అధికారం చలాయించడం కాదు.. ప్రజలకు సేవ చేయడం అని అనంత వెంకటరెడ్డి తనయులు, వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. ఇదే విషయాన్ని తన తండ్రి నిత్యం తెలియజేసేవారన్నారు. ఆయన స్ఫూర్తితోనే సుదీర్ఘకాలంగా తాము రాజకీయాల్లో ఉన్నట్లు చెప్పారు. తన తండ్రి అనంత వెంకటరెడ్డి అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా సాధారణ జీవితమే గడిపారని గుర్తు చేసుకున్నారు. అనంతపురం జిల్లా రాజకీయాలంటే కరువు, ఫ్యాక్షన్ గుర్తుకు వస్తాయి. సుదీర్ఘకాలం అనంత వెంకటరెడ్డి గారు రాజకీయాల్లో ఉన్నా ఎక్కడా ఫ్యాక్షన్‌కు తావులేకుండా గడిపారు. స్వార్థం కోసం కాకుండా ప్రాంత ప్రయోజనాల కోసం అహర్నిశలు పాటుపడ్డారని, ఆయన ఆశయాలను ముందుకు తీసుళ్తానని అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు.

# పేదలకు ఇండ్ల స్థలాలను మంజూరు చేయాలి

**రైతు కూలీ సంఘం అధ్యక్షుడు రామాంజనేయులు డిమాండ్ -ఆర్డిఓ కు వినతి పత్రం అందజేత**





**అనంతపురం గుంతకల్లు, జనవరి 05, (రిపబ్లిక్ న్యూస్):** ఎన్నికల హామీలలో భాగంగా కూటమి ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలలో భాగంగా పేద ప్రజలకు ఇళ్ల స్థలాలను ఇచ్చి ఆదుకోవాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గుంతకల్లు ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.

**వందల కుటుంబాలు అద్దె ఇంట్లో ఉంటూ జీవనం**

ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్ గుంతకల్లు నియోజకవర్గం అధ్యక్షుడు రామాంజనేయులు,జిల్లా కమిటీ సభ్యులు పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి వీరేంద్ర ప్రసాద్, ఐఎఫ్టియు జిల్లా కమిటీ సభ్యులు ఎర్రిస్వామి మాట్లాడుతూ గుత్తి మండలంలో అనేకమంది నిరుపేదలకు ఎన్నో సంవత్సరాలుగా సొంత ఇల్లు లేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుపేదలు ఇంటి అద్దెలు కడుతూ జీవనం సాగిస్తున్నారని, పిల్లల చదువులకు స్కూలు ఫీజులు కట్టలేక పోతున్నామని వాపోయారు. చాలీచాలని కూలితో బ్రతుకు జీవుడా అంటూ జీవితాన్ని ముందుకు కొనసాగిస్తున్నామని తీవ్ర అసంతృప్తి వ్యక్తపరిచారు. అయితే కూటమి ప్రభుత్వం తమ ఎన్నికల వాగ్దానాలలో ఇల్లు లేని నిరుపేదలకి గ్రామాలలో మూడు సెంట్లు, పట్టణాలలో రెండు సెంట్లు స్థలం ఇస్తామని చెప్పడం జరిగిందని తెలియజేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడే 18 నెలలు కావస్తున్న కూడా ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇచ్చిన వాగ్దానాలను నిలబెట్టుకోలేదన్నారు. నిరుపేదలకు ఇల్లులను మంజూరు చేయకపోవడం వల్ల అనేకమంది పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కూలి పనులు చేసుకుంటూ....నెలవారీ ఇంటి అద్దెలు చెల్లించుకోలేక అనేకసార్లు అధికారులకు అయ్యా మాకు ఇండ్లు మంజూరు చేయండి అని అడిగినప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. మండల పరిధిలో వందల కుటుంబాలు అద్దె ఇంట్లో ఉంటూ జీవనం కొనసాగిస్తున్నారు. సొంత ఇల్లు లేక అష్ట కష్టాలు పడుతున్న నిరుపేదలకు ప్రభుత్వం అండగా నిలిచి ఇండ్లు లేని నిరుపేదలకు ప్రభుత్వం వెంటనే ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. మండల తహసిల్దార్ కార్యాలయాల చుట్టూ అనేకమార్లు ప్రదక్షణలు చేసినా కూడా పేద ప్రజలకు న్యాయం జరిగే పరిస్థితి లేదన్నారు. పేద ప్రజలకు ఇండ్లు మంజూరు చేసి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం గుంతకల్లు ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ధనుంజయ,జక్కన్న , నజీర్,శివ, రాజేశ్వరి, కేశవ, దస్తగిరమ్మ,హరిత,రాధిక, ప్రభావతి, అంజనమ్మ,దేవి, సుమలత, మహాలక్ష్మ సుగుణమ్మ, ఆదిలక్ష్మ,లాలమ్మ,సువర్ణ,నాగరత్న తదితరులు పాల్గొన్నారు.

# వెనెజువెలా పై అమెరికా దాడిని ఖండిద్దాం

**డివిజన్ కమిటీ కార్యదర్శి బి సురేష్**

**దాడిని వ్యతిరేకిస్తూ నిరసన**

**అధ్యక్షుడు ముదురో ఆయన భార్యను వెంటనే విడుదల చేయాలి**




**అనంతపురం గుంతకల్లు, జనవరి 05, (రిపబ్లిక్ న్యూస్):** వెనెజువెలా పై అమెరికా దాడి చేసిన సంఘటనను తీవ్రంగా ఖండించారు. దాడి చేయడమే కాక ఆ దేశ అధ్యక్షుడు ముదురో ఆయన భార్యను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సోమవారం గుంతకల్ పట్టణంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు పొట్టి శ్రీరాములు సర్కిల్లో అమెరికా దేశానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.

**బంగారు నిక్షపాలను స్వాధీనం చేసుకోవడం కోసమే**

ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ గుంతకల్లు డివిజన్ కమిటీ కార్యదర్శి బి సురేష్ మాట్లాడుతూ లాటిన్ అమెరికాలోని వెనెజువెలా దేశ అధ్యక్షుడు నికోలస్ మధురో ఆయన భార్యను ఈ నెల 3న అమెరికా మిలిటరీ సైన్యం వారి బంగ్లాను చుట్టుముట్టి వారిని బందీలుగా చేసుకొని అమెరికా దేశానికి తీసుకు వెళ్లడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విచారణ జరుపుతామని ప్రకటించడాని వెనెజువెలా దేశ సార్వభౌమత్యశీ పైన జరిగిన దాడిగానే భావిస్తున్నామన్నారు. ఈ దుర్మార్గమైన దాడిని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తూ వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. వెనెజువెలా దేశం నుండి అమెరికాకు మాదకద్రవ్యాలు అక్రమ రవాణా అవుతున్నాయని అందుకు ఆ దేశ అధ్యక్షున్ని బాధ్యులు చేసి శిక్షస్తామని ప్రకటించారు అన్నారు. అయితే వెనెజువెలా దేశంలో ఉన్న చమురు బావులు, వజ్రాలు, బంగారు నిక్షపాలను స్వాధీనం చేసుకోవడం కోసమే ఆ దేశం మీద అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ దాడి చేశారని మండిపడ్డారు. ఐక్యరాజ్యసమితి నిర్ణయాలను అంతర్జాతీయ న్యాయ సూత్రాలకు వ్యతిరేకంగా అమెరికా నడుచుకుంటూ ప్రపంచ దేశాల మీద తన ఆధిపత్యాన్ని నిలుపుకోవాలని ప్రయత్నిస్తుండడంతో ఇప్పటికే ఇజ్రాయిల్ కు సపోర్ట్ చేసి పాలస్తీనా పైన యుద్ధం చేసి ఆ దేశాన్ని నేలమట్టం చేసి వేలాది మందిని హత్యలు చేస్తూ లక్షలాది మంది ప్రజలను నిరస్రాయులను చేశారన్నారు. ఉక్రయిన్ ను రష్యా దేశం మీదకి రెచ్చగొట్టి రెండు దేశాల మధ్య యుద్ధాన్ని చేయించడం జరిగిందన్నారు. ఇవే కాకుండా ఇరాన్ ఇరాక్ ఆఫ్ఘనిస్తాన్ అనేక దేశాల విషయాల్లో కలగజేసుకుంటూ తన ఆధిపత్యాన్ని కొనసాగించడానికి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రయత్నించడం జరుగుతోందన్నారు. అమెరికా యుద్ధోన్మాదం చర్యల మీద ప్రపంచవ్యాప్తంగా తీవ్ర నిరసన వ్యక్తం కావడం జరుగుతున్నదని,వెంటనే వెనెజువెలా దేశ అధ్యక్షుడు మధురోను వారి భార్యను విడుదల చేయాలి, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కమిటీ సభ్యులు రఘునాథరెడ్డి, జిలాన్, ఐ ఎఫ్ టి యు కమిటీ సభ్యులు రామ్ దాస్, షేక్షవలి, నారాయణ, భాష, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ట్రూ ఆప్ చార్జీలు తగ్గింపుపై ప్రజల హర్షం

**కూటమి ప్రభుత్వం సుపరిపాలన దిశగా ముందడుగు -ఎంపీ బస్తిపాటి నాగరాజు**



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జనవరి 5)** గత వైసీపీ ఐదేళ్ల పాలనలో రాష్ట్ర ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు సుపరిపాలన అందిస్తోందని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విద్యుత్ ట్రూ ఆప్ చార్జీలను తగ్గించడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.వైసీపీ ప్రభుత్వ హయాంలో తొమ్మిది సార్లు విద్యుత్ చార్జీలు పెంచి రాష్ట్ర ప్రజలపై దాదాపు రూ.32 వేల కోట్ల భారాన్ని మోపారని ఎంపీ విమర్శించారు. విద్యుత్‌ను ఆదాయ వనరుగా మార్చుకున్న అప్పటి ప్రభుత్వం రూ.1.29 లక్షల కోట్ల అప్పులు మిగిల్చిందని ఆరోపించారు.ఎన్నికల సమయంలో అధికారంలోకి వస్తే కరెంట్ చార్జీలు పెంచబోమని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఆ హామీని నిలబెట్టుకుంటూ కేవలం చార్జీలు పెంచకపోవడమే కాకుండా వేల కోట్ల రూపాయల ట్రూ ఆప్ భారాన్ని కూడా ప్రభుత్వమే పూర్తిగా భరిస్తోందని తెలిపారు.ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం దశలవారీగా అమలు చేస్తూ ప్రజల మన్ననలను పొందుతోందని ఎంపీ బస్తిపాటి నాగరాజు స్పష్టం చేశారు.

## మానసిక అభివృద్ధిని మెరుగుపరచడమే ప్రధాన లక్ష్యం

**బాలల ఆరోగ్య స్క్రీనింగ్ శిబిరం ఏర్పాటు**




**అనంతపురం , జనవరి 05, (రిపబ్లిక్ న్యూస్):** అనంతపురం జిల్లా డీఎంహెచ్ఓ డా. ఈ.బి. దేవి ఆధ్వర్యంలో, ఆర్‌బీఎస్‌కే కార్యక్రమం ద్వారా పాత పట్టణంలోని రాణినగర్‌లో ఉన్న ప్రభుత్వ హై స్కూల్ నెం.2 లో ఈ రోజు బాలల ఆరోగ్య సంరక్షణకు సంబంధించి ప్రత్యేక స్క్రీనింగ్ శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని డా. విష్ణు మూర్తి ఇంచార్జి ప్రోగ్రాం ఆఫీసర్ ఆర్‌బీఎస్‌కే , ఎన్‌సీడీ ఘనంగా ప్రారంభించారు. ఈ శిబిరంలో డీఈఐసీ టీం మేనేజర్ రజిత, ఆడియాలజిస్ట్ గీత, సోషల్ వర్కర్ రాజేశ్వరి పాల్గొని పిల్లల ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు.ఈ స్క్రీనింగ్ శిబిరంలో పాఠశాలకు చెందిన మొత్తం 36 మంది ప్రత్యేక అవసరాలున్న పిల్లలను సమగ్రంగా పరీక్షించారు. పరీక్షలలో వినికిడి లోపం ఉన్న పిల్లలు ఉ 13 మంది, దృష్టి లోపం ఉన్న పిల్లలు ఉ 2 మంది, ప్రవర్తనా లోపాలు / ఏడీహెచ్‌డీ సమస్యలు ఉన్న పిల్లలు ఉ 21 మందిగా గుర్తించారు. స్క్రీనింగ్‌లో గుర్తించిన పిల్లలందరినీ తగిన వైద్య చికిత్స, థెరపీ మరియు తదుపరి పర్యవేక్షణ కోసం డీఈఐసీ ఓపీ నెం. 99 కు రిఫర్ చేయడం జరిగిందని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడేందుకు సంపూర్ణ సహకారం అందించిన ప్రభుత్వ హై స్కూల్ నెం.2 ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, పాఠశాల సిబ్బందికి ఆర్‌బీఎస్‌కే బృందం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.బాలల ఆరోగ్య సమస్యలను తొలిదశలోనే గుర్తించి, సముచిత చికిత్స అందించడం ద్వారా వారి శారీరక, మానసిక అభివృద్ధిని మెరుగుపరచడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా అధికారులు తెలిపారు.

## అథ్లెటిక్స్ పోటీలలో రాష్ట్రస్థాయికి ఎంపికైన రాయికల్ విజ్ డమ్ విద్యార్థులు



**రాయికల్ పట్టణం జనవరి 05( రిపబ్లిక్ న్యూస్)** 11వ తెలంగాణ సబ్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీలలో భాగంగా జగిత్యాల జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మెట్ పెల్లి మినిస్టేడియం లో జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో రాయికల్ విస్డం హై స్కూల్ కి చెందిన విద్యార్థులు చిదుమల్ల శాన్విక 12గర్ల్స్ 60 మీటర్ల రన్నింగ్ లో ప్రథమస్థానం, మారంపెల్లి శ్రేయష్ 14బాయ్స్ షాట్ పుట్ లో ప్రథమ స్థానం,బద్దం ధీత్య 10గర్ల్స్ 300 మీటర్ల రన్నింగ్ లో ప్రథమ, 60 మీటర్ల రన్నింగ్ లో ద్వితీయ బహుమతి సాధించి, ఈ నెల 18 న ఆదిలాబాద్ జిల్లా లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారని జగిత్యాల జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ ఏలేటి ముతయ్య రెడ్డి తెలిపారుగెలుపొందిన క్రీడాకారులను విస్డం హై స్కూల్ కరెస్పాండెంట్ ఎద్దండి ముత్యంపు రాజు రెడ్డి, డైరెక్టర్ నివేదిత రెడ్డి, పిఈటి లు రవిష్ రెడ్డి, సునీత, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No.:2023/87888
మంగళవారం 06 జనవరి 2026

# నవాబ్ పేట మల్లన్న కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే రోహిత్ రావు

### - ఎమ్మెల్యేకు స్వాగతం పలికిన ఆలయ నిర్వాహకులు





**మెదక్ జిల్లా ప్రతినిధి జనవరి 5( రిపబ్లిక్ న్యూస్)** జిల్లా కేంద్రమైన మెదక్ నవాబ్ పేట శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవంలో మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు పాల్గొన్నారు. ఎమ్మెల్యే రోహిత్ రావు ఆలయ కమిటీ నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే రోహిత్ రావు దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నవాబ్ పేట గొల్ల కురుమ సంఘ సభ్యులు, కాలనీవాసులు ఈ జాతర పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. మల్లన్న స్వామి ఆశీస్సులతో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని ఆయన అన్నారు. మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొనడం తనకెంతో సంతోషంగా ఉందన్నారు. ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యేకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ముత్యం గౌడ్, నవాబ్ పేట గొల్ల కురుమ సంఘం సభ్యులు, కాంగ్రెస్ పట్టణ నాయకులు పాల్గొన్నారు.

# పంచాయితీల అభివృద్ధిలో నూతన ఒరవడి

### భారత్ జి రామ్ జి తో ఉపాధి కల్పన




**అనంతపురం రూరల్, జనవరి 05, (రిపబ్లిక్ న్యూస్):**
అనంతపురం రూరల్ మండల పరిధిలోని ఉప్పరపల్లి గ్రామపంచాయతీలో గ్రామ సభను నిర్వహించారు. సోమవారం ఉప్పరపల్లి గ్రామ సర్పంచ్ అధ్యక్షతన గ్రామ సభ ను నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం నందు గతం లో ఉన్న మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం పేరును, ఇపుడు కొత్తగా వికసిత్ భారత్ జి రామ్ జి గా పేరు మార్పు విషయాన్ని చర్చించనున్నారు. గతంలో 100 రోజులు పని రోజులు కల్పించే వారు ప్రస్తుతం ఆ పని రోజులను ఇప్పుడు 125 రోజులు క్రొత్త గా కాల్పించడం జరిగింది. కొత్తగా చట్టం వచ్చిన సందర్భంగా స్వచ్ సంక్రాతి విషయాలు పైన గ్రామ ప్రజలకు ప్రజలకు తెలియజేశారు. అందులో భాగంగా వివిధ అభివృద్ధి పథకాల గురించి కూడా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ అభివృద్ధి అధికారి వర్ల శంకర్ , సర్పంచ్, ఎంపీటీసీ సభ్యులు, వార్డ్ సభ్యులు,పంచాయతీ సిబ్బంది, క్షత్ర సహాయకులు నరేష్, స్కూల్ ప్రధానోపాధ్యాయుడు, అంగన్ వాడి సిబ్బంది,ఆరోగ్య సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి జీవన్ రెడ్డి జన్మదినము పురస్కరించుకొని రాయికల్ లొ ఘనంగా వేడుకలు



**రాయికల్ పట్టణం జనవరి 05( రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల్ జిల్లా రాయకల్ పట్టణం గాంధీ చౌక్ లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మాజీ మంత్రి జీవన్ రెడ్డి జన్మదినము పురస్కరించుకొని ఘనంగా వేడుకలు జరిపారు ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ రాయికల్ పట్టణనికి ఎనలేని కృషిచేసిన మన మాజీ మంత్రి జీవన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్నామని మైనార్టీ నాయకులు మహమ్మద్ షంషిర్ తెలిపారు

## రాయికల్ మున్సిపాల్ ఎన్నికల కొరకై అఖిలపక్ష సమావేశం నిర్వహించిన మునిసిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్





**రాయికల్ పట్టణం జనవరి 05( రిపబ్లిక్ న్యూస్)**మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలోజగిత్యాల్ జిల్లా రాయికల్ మున్సిపల్ ఎన్నికల కమిషనర్ మనోహర్ గౌడ్ ఆధ్వర్యంలో ఈరోజు అన్నిపార్టీ లా అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు ఈ సమావేశంలో ఓటర్ లిస్టులో తప్పులు ఉన్న ఎలాంటి అభ్యంతరాలున్నను తెలుపాలని ఓటర్ లిస్ట్ ముసాయిదాను పార్టీల నాయకులకు ఇవ్వడం జరిగింది సమావేశంలో కాంగ్రెస్ నాయకులు పట్టణ అధ్యక్షుడు మేకల రమేష్ బిఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు ఎలిగేటి అనిల్ కుమార్ బిజెపి పట్టణాధ్యక్షుడు కురుమ మల్లారెడ్డి హాజరయ్యారు కార్యక్రమంలో కొన్ని అభ్యంతరాలను బిజెపి పట్టణ అధ్యక్షుడు కురుమల్లారెడ్డి లేవనెత్తాడు దాన్ని సరిచేస్తామని కమిషనర్ మనోహర్ గౌడ్ తెలిపారు

## ఇటిక్యాల్ పద్మశాలి సేవా సంఘం అధ్యక్షలుగా సామల్ల గోపి

**రాయికల్ పట్టణం జనవరి 05( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్ల రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో ఆదివారం రోజున పద్మశాలి సేవా సంఘం భవనంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అధ్యక్షలుగా సామల్ల గోపి ఉపాధ్యక్షలు ఆడెపు రాము, కోశాధికారి బింగి మురళి, కార్యదర్శి జాప గంగాధర్ , సలహాదారులుగా మచ్చరాజ గంగారం ,స్వర్గం రాజారాం , ఆడెపు గంగాధర్ ,జక్కని పండరి, ఎన్నుకున్నారుఈ సందర్భంగా అధ్యక్షలు గోపి మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సామల్ల లావణ్య వేణు, మాజీ అధ్యక్షలు భోగరాజు, బైరి గంగాధర్ మధు, శ్రీనివాస్, రాజు మహేష్ ,సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



### ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చొరవతో

# దేశంలోనే తొలి విద్యుత్ చార్జీల తగ్గింపు.

### ప్రజలకు కూటమి ప్రభుత్వం ఊరట..




**కుప్పం రిపబ్లిక్ న్యూస్ జనవరి 5**కుప్పం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ కంచర్ల శ్రీకాంత్, రెస్కోకో చైర్మన్ వీజీ ప్రతాప్ కుమార్, ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం మాట్లాడుతూ. ప్రజలపై విద్యుత్ చార్జీల భారం తగ్గించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలకనిర్ణయం తీసుకున్నారు. గత ప్రభుత్వాల హయాంలో పెరిగిన విద్యుత్ చార్జీల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనగా, వాటికి ముగింపు పలుకుతూ కూటమి ప్రభుత్వం చార్జీల తగ్గింపును అమలు చేసింది అన్నారు అన్నారు. 20192024 మధ్య కాలంలో వైసీపీ ప్రభుత్వం పదేపదే విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై భారాన్ని మోపిందని విమర్శలు ఉన్నాయి. ముఖ్యంగా రైతులు, పేదలు, మధ్యతరగతి ప్రజలు అధిక విద్యుత్ బిల్లులతో ఆర్థికంగా నష్టపోయారు. 2024లో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమమే లక్ష్యంగా విద్యుత్ రంగంలో సంస్కరణలు చేపట్టి, జనవరి నుంచి యూనిట్‌కు తగ్గింపు అమలు చేయడం ద్వారా కోట్లాది వినియోగదారులకు ఊరట కల్పించింది అని తెలిపారు.

### శాంతిపురం నడిబొడ్డున అంబేద్కర్ సర్కిల్ వద్ద

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి దళితుల ఆరాధ్య దైవం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహ ప్రతిష్టాపన

**శాంతిపురం రిపబ్లిక్ న్యూస్ జనవరి 5**
శాంతిపురం, నడిబొడ్డునఅక్కడ మెట్లు మిగతా పనులు మినహాయింపు పనులు ప్రారంభం ఈరోజు మొదలయ్యింది శాంతిపురం మండలం అంబేద్కర్ అభిమానులంతా ఎప్పుడెప్పుడా ఈ విగ్రహం ప్రతిష్టాపన అవుతుంది అని ఎదురుచూస్తున్న అంబేద్కర్ అభిమానులకు ఒక తీపి కబురు ఈరోజు నుండి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన పనులకు శాంతిపురం మండల దళిత నాయకులు అందరూ కలిసి శ్రీకారం చుట్టారు ఈ కార్యక్రమానికి దళిత నాయకులు కంద స్వామి మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపనకు శాంతిపురం మండలంలో ఉన్నటువంటి దళిత నాయకులు తమ వంతు డబ్బులు వేసుకొని మహోన్నతమైన విగ్రహ ప్రతిష్టాపనకు కృషి చేయవలసిందిగా ఆయన విన్నవించారు..... అందరూ కలిసి ఈ మహోన్నతమైన కార్యక్రమాన్ని తమ వంతు కృషి చేసి ఈ నెలలోనే అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన చేస్తామని దళిత నాయకులందరూ చర్చించుకోవడం జరిగింది.... కార్యక్రమానికి లిముఖ్య అతిథిదళిత నాయకులు కంద స్వామిలికుమార్, గోవిందప్ప, మహేష్ కుమార్,దేవా రాజులు, బాలకృష్ణ, మంజు పాల్గొని త్వరలోనే అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన చేస్తామని చెప్పడం జరిగినది



## కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో శేష పూజలు



**చౌడేపల్లి ప్రతినిధి జనవరి 05 రిపబ్లిక్ న్యూస్**
చౌడేపల్లి పరిధిలోని చిన్న కొండా మరి సమీపంలో గల విశాలాక్ష సమేత కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో సోమవారం విశేష పూజలు నిర్వహించారు ఆలయంలో ఉదయాన్నే ప్రధానార్చకుల ఆధ్వర్యంలో స్వామి అమ్మవార్లకు విజయ అభిషేకము అలంకరణ గావించారు వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో వచ్చిన పక్షలకు ఆలయ నిర్మాణకర్త మనోహర్ ఆధ్వర్యంలో పవిత్ర తీర్థప్రసాదాలు అందించారు కాగా ఆలయంలో విద్యుత్ సౌకర్యం లేక భక్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు దారి సమస్య తీర్చాలని వారు కోరుతున్నారు.



# మిల్లెట్ మేళా నిర్వహణ

### ప్రకృతి వ్యవసాయం, మార్కెటింగ్ పై దృష్టి మల్లారెడ్డి



**అనంతపురం వ్యవసాయం, జనవరి 05, (రిపబ్లిక్ న్యూస్):**
ప్రకృతి వ్యవసాయం, ఆహార ఉత్పత్తి, మార్కెటింగ్, స్థానిక వినియోగంపై దృష్టి సారించి, మిల్లెట్ మేళా యొక్క మూడవ సంచిక జనవరి 8 నుండి 10వ తేదీ వరకు అనంతపురంలో నిర్వహించనున్నారు. గత రెండు సంవత్సరాలుగా మిల్లెట్ మేళాను నిర్వహిస్తున్న అనంత సుస్థిర వ్యవసాయ వేదిక బ్యానర్‌పై ఉన్న 18 స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు సోమవారం ఇక్కడ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, మిల్లెట్ మేళా – 2026 పోలీస్ కళ్యాణమండపంలో జరుగుతుందని, వందలాది మంది రైతులు, సహజ వ్యవసాయ పద్ధతులు పాటించేవారు ఇతరులను ప్రోత్సహించడానికి హాజరవుతారని తెలిపారు. ఈ సందర్భంగా అనంత సుస్థిర వ్యవసాయ వేదిక కన్వీనర్, యాక్సియన్ ఫ్రాటర్నా ఎకాలజీ సెంటర్ డైరెక్టర్ వై.వి. మల్లారెడ్డి మాట్లాడుతూ, వాతావరణ మార్పుల పరిస్థితుల దృష్ట్యా, రైతులను ప్రకృతి/సేంద్రీయ వ్యవసాయం చేపట్టడానికి, ఇతర ఆహార పంటలతో పాటు చిరుధాన్యాలను పండించడానికి ప్రోత్సహించడం తప్పనిసరి అని అన్నారు.రైతు సమాజంలో , సాధారణ ప్రజలలో ఈ విషయాలపై అవగాహన కల్పించడానికి, స్వచ్ఛంద సంస్థలు, 30 స్టాళ్లను ఏర్పాటు చేసి, మహిళా రైతులు తమ అనుభవాలను పంచుకునే సమావేశాలను నిర్వహించడం ద్వారా ఈ అన్ని అంశాలపై విస్తృతంగా చర్చించాలన్నారు. ఫౌండేషన్ ఫర్ ఎకలాజికల్ సెక్యూరిటీ ఆంధ్రప్రదేశ్ కార్యకలాపాల అధిపతి భక్తర్ వలి మాట్లాడుతూ, సజల్ కులకర్ణి వంటి నిపుణులు పశువులు మరియు చిన్న నెమరువేసే జంతువుల పాత్ర గురించి కూడా చర్చిస్తారన్నారు. చిరుధాన్యాలతో తయారు చేసిన వివిధ వంటకాల ప్రదర్శనలు, రైతులకు అవగాహన కల్పించడానికి ఇతర ప్రదర్శన స్టాళ్లు ఉంటాయని ఏ ఎఫ్ ఈ సి, సి ఓ ఓ జె. మురళికృష్ణ తెలిపారు. రెడ్స్ సంస్థ వ్యవస్థాపకురాలు సి. భానుజ మాట్లాడుతూ, ఈ సంవత్సరం అంతర్జాతీయంగా మహిళా రైతులపై దృష్టి సారించారని, అందువల్ల రాయలసీమ ప్రాంతానికి చెందిన అటువంటి రైతుల అనుభవాలు ప్రతిరోజూ మేళా వేదికను సందర్శించే సుమారు వెయ్యి మంది రైతులకు ఉపయోగపడతాయన్నారు. కార్యక్రమంలో రైడ్స్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వి. క్రిస్టప్పా తదితరులు ఉన్నారు. మూడు రోజుల పాటు సాయంత్రం వేళల్లో సాంస్కృతిక నిర్వహిస్తామన్నారు.

## అంగన్వాడి పౌష్టికాహార కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్



**మల్లాపూర్ జనవరి 5 (రిపబ్లిక్ న్యూస్)**
గుండంపల్లి అంగన్వాడీ కేంద్రాలలో పౌష్టికాహార పంపిణీ, అన్నప్రాసన, అక్షరాభ్యాసం కార్యక్రమాలలో పాల్గొన్న సర్పంచ్ డప్పుల పద్మ నరసయ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ పిల్లలందరికీ సమయానికి పౌష్టికాహారం అందించాలని గర్భిణీలకు, బాలింతలకు ఓటిపి వచ్చిన వెంటనే అందించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడిలు మిట్టపల్లి రాధా, మృధరి రాధా, ఆశా మనమ్మ, జల, మరియు ఇతర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సిడిపిఓ గా బాధ్యతలు స్వీకరణ.



**గుత్తి జనవరి 05( రిపబ్లిక్ న్యూస్)** అనంతపురం జిల్లా గుత్తి పట్టణంలోని ఐసిడిఎస్ సిడిపిఓ గా సోమవారం గుత్తి ఐసిడిఎస్ కార్యాలయంలో యల్లమ్మ బాధ్యతలు స్వీకరించారు. ముందుగా వారికి ఐసీడీఎస్ సూపర్వైజర్లు మరియు సిబ్బంది స్వాగతం పలికారు. అనంతరం బాధ్యతలు స్వీకరించారు. ఉరవకొండ ఏసిడిపిఓ నుంచి వారు ఎఫ్ ఏ సి సిడిపిఓ గా పదోన్నతి పొందడం జరిగింది. వారు మాట్లాడుతూ.. గుత్తి ఐసిడిఎస్ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలు సక్రమంగా పనిచేసేలా, పౌష్టికాహారం అరులైన వారికి సక్రమంగా అందేలా కృషి చేస్తానని తెలిపారు.

## మహానంది లో సినీ దర్శకుడు



**మహానంది, జనవరి5, (రిపబ్లిక్ న్యూస్.)**
మహానందీశ్వరుని సన్నిధిలో సినీ దర్శకుడు తేజ పూజలు నిర్వహించారు. సోమవారం స్వామివారి దర్శనానికి వచ్చిన ఆయన శ్రీకామేశ్వరీ దేవి సహిత మహానందీశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేదపండితులు హనుమంతు శర్మ వేదాశీర్వచనం మధ్య టెంపుల్ సూపర్డెంట్ శశిధర్ రెడ్డి స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

## నిరుపేద కుటుంబాల్లో ఆర్థిక భద్రత కోసమే వికసిత్ భారత్




**చౌడేపల్లి ప్రతినిధి జనవరి 05 రిపబ్లిక్ న్యూస్**
వికసిత్ భారత్ కార్యక్రమం ‘జీ రామ్ జీ’ (వీబీ–జీ రామ్ జీ) ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలను మెరుగుపరచడానికి, స్థిరమైన ఆస్తులను సృష్టించడానికి రూపొందించిన చట్టమని ఇది మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ (ఎంజీఎన్ఆర్ఈజీఏ) చట్టాన్ని స్థానంలో తీసుకువచ్చిన వికసిత్ భారత్ 2047 లక్ష్యనికి అనుగుణంగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండలంలోని 19 గ్రామ పంచాయతీలందు గ్రామసభలను నిర్వహించారు. ఈ మేరకు ఉపాధి హామీలు జరుపబోయే కార్యక్రమాలను అధికారులు కూలీలకు గ్రామస్తులకు వివరించారు. ఆయా కార్యక్రమంలో సర్పంచులు, వార్డు మెంబర్లు, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

# విద్యుత్ చార్జీల తగ్గింపు కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం

## రాష్ట్ర కార్మిక సంక్షమ శాఖ బోర్డు చైర్మన్ వెంకట శివుడు యాదవ్.

**గుత్తి జనవరి 05 (రిపబ్లిక్ న్యూస్)**
అనంతపురం జిల్లా గుత్తి ఆర్థిక పరిస్థితి సరిగ్గా లేనప్పటికీ ప్రజల సంక్షమాన్ని దృష్టిలో పెట్టుకొని విద్యుత్ ఛార్జీల భారం ప్రజలపై పడకుండా ఉండేందుకు ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు చర్యలు తీసుకుంటున్నారని రాష్ట్ర కార్మిక సంక్షమ శాఖ బోర్డు చైర్మన్ వెంకట శివుడు యాదవ్ సోమవారం గుత్తి పట్టణంలోని వారి నివాసంలో విలేకరుల సమావేశంలో తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడిచిన ఐదేళ్లలో జగన్ పాలనలో ప్రజా అనేక కష్టాలు ఎదుర్కొన్నారు ముఖ్యంగా రాష్ట్ర విద్యుత్ వ్యవస్థ , ఆర్థిక ఒత్తిడి గందరగోళం సృష్టించారు.విద్యుత్ అనేది ప్రభుత్వనికి రాజకీయ అస్త్రం కాదు ప్రజల జీవితాలతో ముడిపడిన అత్యంత కీలక మౌలిక రంగం. అలాంటి రంగాన్ని మూర?పు నిర్ణయాలతో అప్పులు పలు చేశారు.జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక ఏకంగా 9 సార్లు విద్యుత్ చార్జీలు పెంచి దాదాపు 32 వేల కోట్లు భారం ప్రజల పై మోపాడు.కమీషన్లకు కక్కుర్తి పడి విద్యుత్ కొనుగోలు చేసి



వారి జేబులు నిప్పుకున్నారు తప్ప ప్రజల కడుపు కొట్టారు.2019-2024 మధ్య కాలానికి సంబంధించి 4,498 కోట్లు ట్రూఅప్ చార్జీలు వసూలు చేసేందుకు ఏపీఆర్సి కూటమి ప్రభుత్వానికి లేఖ రాసింది.కానీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ భారాన్ని ప్రభుత్వంమే భరిస్తుంది అని చెప్పడం ఒక చరిత్రాత్మక నిర్ణయం.అంతేకాకుండా ట్రూ డౌన్ అమలు ద్వారా విద్యుత్ చార్జీలు యూనిట్ కు 13 పైసలు తగ్గించిన కూటమి ప్రభుత్వం.జగన్ రెడ్డి పాలనలో ఆక్వా రైతులకు యూనిట్ 3.50 రూపాయలు వాసులు చేస్తే ..కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తరువాత యూనిట్ 1.50 రూపాయలుకు తగ్గిస్తూ కీలక నిర్ణయం తీసుకున్నారు జగన్ రెడ్డి పాలనలో 5.19 రూపాయలు విద్యుత్ కొనుగోలు చేస్తే కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత 4.70లకు కొనుగోలు చేస్తుంది.సోలార్ పవర్ ను ప్రోత్సహించేదూకు ఎస్సీ, ఎస్టీ లకు ఉచిత సోలార్ రూఫ్ టాప్ లు, బీసీ వర్గాలకు కేంద్రం ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీకి ఇంకో 20 వేల రూపాయలు అధిక సబ్సిడీతో కూటమి ప్రభుత్వం ఇస్తుంది అని తెలియచేయడం జరిగింది.

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన నాటి నుంచి సుపరిపాలన అందిస్తూ ప్రజల మన్నలను పొందుతూ ఎన్నికలో సమయంలో చెప్పిన హామీలన్నీ అమలు చేస్తూ ఇవ్వని హామీలను కూడా అమలు చేసుకుంటూ రాష్ట్రన్నీ అభివృధి దిశగా వెళ్తుందని తెలిపారు.

# ఏ పి జి మరియు బి సి డైరెక్టర్ సమక్షంలో చెత్త తొలగింపు



**ఓబులవారిపల్లి జనవరి5 రిపబ్లిక్ న్యూస్.**మండల కేంద్రం రైల్వే కోడూరు లోని పలు విధులలో చెత్త పేరుకుపోయి ప్రజలకు అసౌకర్యంగ మారడంతో అయప్రాంత ప్రజల నుంచి సమాచారం అందుకున్న రాష్ట్ర ఏ పి జి మరియు బి సి డైరెక్టర్ పుల్లెల రమేష్ బాబు ఆప్రాంతాలనుసందర్శించి ఆప్రాంత శుభ్రత పరిశుభ్రత మరియు పేరుకుపోయిన చెత్త గురించి పంచాయతీ ఈ ఓ గురు మోహన్ దృష్టికి సోమవారం తీసుకెళ్లగా అయన సత్వరమే స్పందించి జె సి బి యంత్రం ద్వారా కృష్ణ నగర్ లోని రవీంద్ర భారతి స్కూల్ మరియు ఆపరిసర ప్రాంతం లోను, వినాయక నగర్ వీధుల్లోనుఅలాగే అంబేద్కర్ నగర్లోని వీధులలోనూ,ప్రజలకు విద్యార్థులకు పాదచారులకు తీవ్ర అసౌకర్యంగ నిలిచిన చెత్తను తొలగించి ఊరికి దూరంగ డంప్ చేయడం జరిగిదని వారు చెప్పారుఅనంతరం ఈ ఓ మరియు ఏ పి జి మరియు బి సి డైరెక్టర్ ఇద్దరు మాట్లాడుతూ పంచాయతీ లోని గ్రామాలను శుభ్రంగా ఉంచడం మాబాధ్యత అని ఎక్కడైనా నిర్లక్ష్యం జరిగి ఉంటే, ఇకమీదట ఆలా జరగకుండా సచివాలయం పంచాయతీ అధికారులను హెచ్చరించి చర్యలు తీసుకోమని చెప్తామన్నారురమేష్ బాబు మాట్లాడుతూ గ్రామాలలో మౌలిక వసతులు త్రాగునిరు రోడ్లు విధిలైట్లు కల్పించి, శుభ్రంగా ఉంటేనే ప్రజలు ప్రభుత్వలను నమ్మి సపోర్టుగా నిలుస్తారని, కూటమి ప్రభుత్వన్ని బలపరుస్తారని అన్నారు అందుకే రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి రూపానంద రెడ్డి ఆదిశగా చర్యలు చేపడుతున్నారని, ప్రజలకు అండగా కూటమి ప్రభుత్వం ఉందని ఆయన స్పష్టం చేశరు వీడులలోని చెత్తను తొలగించి శుభ్రంగా చేసినందుకు ఆయ ప్రాంత ప్రజలు పంచాయితీ ఈవో గురు మోహన్ కి రాష్ట్ర ఏపీజీ మరియు బిసి డైరెక్టర్ పుల్లెల రమేష్ బాబుకు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది పలువురు కూటమి కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధికి పల్లెలే పట్టుకొమ్మలు

## రాష్ట్ర ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్.

**ఓబులవారిపల్లి జనవరి 5 రిపబ్లిక్ న్యూస్.**
గ్రామీణ ప్రాంతాల అభివృద్దే రాష్ట్ర అభివృద్ధికి పట్టుకొమ్మలని రాష్ట్ర ప్రభుత్వ విప్ రైల్వే కోడూరు జనసేన పార్టీ శాసన సభ్యులు అరవ శ్రీధర్ అన్నారు, ఓబులవారిపల్లి మండలం మంగంపేట పంచాయతీలోని గ్రామ సచివాలయంలో సోమవారం జరిగిన స్వచ్ఛ సంక్రాంతి కార్యక్రమంలో వికసితభారత్ జె ఎం సి బి పై అయన హార్షం వ్యక్తం చేస్తూ ప్రజలను ఉద్దేశించి అన్నారుగ్రామాల అభివృద్ధి జరిగితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్న నమ్మకంతో ప్రభుత్వం పల్లెలపై ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని ఆయన తెలిపారు.స్వచ్ఛ సంక్రాంతి కార్యక్రమం ద్వారా పరిశుభ్రతతో పాటు గ్రామాల్లో సమగ్ర అభివృద్ధికి అవసరమైన అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించడమే ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. మంచినీటి సదుపాయాలు, రోడ్లు, విద్యుత్, పారిశుధ్యం వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. పంచాయతీ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తూ ప్రజలకు సత్వర సేవలు అందించడమే ఎన్డీఏ కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఓబులవారి పల్లి మండలం ముక్కవారి పల్లె గ్రామంలో జరిగిన స్వచ్ఛ సంక్రాంతి వికసితభారత్ కార్యక్రమంలో మాట్లాడుతూ గత ప్రభుత్వం పేదలకు కేవలం 100 రోజులు మాత్రమే ఉపాధి హామీ పథకం ద్వారా పని కల్పించేదని,









ఆస్థానంలో వికసిత భారత్ జి ఎస్ ఎం బి పథకాన్ని అమలు చేస్తూ సంవత్సరంలో 125 రోజులు ఉపాధి కల్పించడంతోపాటు పని చేసే వారికి మరింత భద్రత కల్పించే దిశగా ఎన్డీఏ ప్రభుత్వం నిర్ణయంతీసుకోవడం పై హర్షం వ్యక్తం చేశారు.గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని, ప్రభుత్వ కార్యక్రమాలను విజయవంతం చేయడంలో ప్రజల సహకారం ఎంతో అవసరమన్నారు ఈ కార్యక్రమం గ్రామాల్లో సానుకూల వాతావరణాన్ని సృష్టిస్తూ, అభివృద్ధి దిశగా ముందుకు వెళ్లేందుకు దోహదపడుతుందన్నారు, ముక్కా సాయి వికాస్ రెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి లోపు గ్రామాలలోని వీధిలైట్ల సమస్యను సత్వరం పురస్కరించేందుకు కృషి చేస్తామని త్రాగునీరు రోడ్లు వంటి మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు ఈ కార్యక్రమంలో పలు శాఖల అధికారులు నాయకులు కార్యకర్తలు ఉపాధి హామీ కూలీలుపాల్గొన్నారు

# మాల మహాసభ నాయకులకు సన్మానం

## జిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్ - జిల్లా అధ్యక్షులు చిన్న నాగప్ప



**గుత్తి జనవరి 05( రిపబ్లిక్ న్యూస్ )**అనంతపురం జిల్లా గుత్తి పట్టణంలో మాల మహా నాడు సంఘం నాయకులు సమావేశమయ్యారు. గుంటూరులో జరిగిన సమావేశంలో అనంతపురం జిల్లా మాల మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శిగా తక్కల సురేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ, సంఘం అభివృద్ధికి, జిల్లాలోని మాలల అభివృద్ధికి, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు చిన్న వెంకటేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మన్నేల రామాంజనేయులు, జిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్, జిల్లా అధ్యక్షులు చిన్న నాగప్ప, అగ్గిరాముడు, నేగరూరు విజయ్ కుమార్, ఓబయ్య, బాలన్న, ముని స్వామి, చంద్రమోహన్ ప్రసాద్, సాలప్ప, అడ్వకేట్, డ్రైవర్, కృష్ణా రంగనాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల ప్లంబర్అసోసియేషన్ ఆధ్వర్యంలో అనారోగ్యంతో ఉన్న ప్లంబర్కు ఆర్థిక సాయం




**నంద్యాల బ్యూరో, జనవరి 5,) రిపబ్లిక్ న్యూస్):**
ఈరోజు నంద్యాల న బి నగర్ ఆర్చి దగ్గర నంద్యాల ప్లంబర్ అసోసియేషన్ అధ్యక్షుడు మస్తాన్ ఖాన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్లంబర్ అసోసియేషన్ సభ్యులు ఎస్ జలీల్ భాషా అనారోగ్యంతో ఉన్న కారణంగా ప్లంబర్ అసోసియేషన్ సభ్యులు ఐక్యమతంగా ఏర్పడి ఎస్ జలీల్ భాషా కు 33000-00 ఆర్థిక సాయం




చేయడం జరిగినది ఈ సందర్భంగా తమ్ముడు అసోసియేషన్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో అందరూ ఐక్యమత్యం గా ఉండి ఇలా సహాయ సహకారాలు అందించుకుంటూ ముందుకు సాగాలని అన్నారు ఈ కార్యక్రమంలో కార్యదర్శి నబి నగర్ కరీముల్లా జెయింట్ కార్యదర్శి ఫారుక్ నగర్ కరిముల్లా ట్రెజరర్ వెంకటేశ్వర్లు కమిటీ సభ్యులు ఆమన్ సయ్యద్ అంజద్ ఖాన్ ఎస్ మహబూబ్ బాషా రషీద్ భాష సద్దాం రవి మస్తాన్ పాల్గొన్నారు

# పోలీస్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక- కార్యక్రమానికి 78 ఫిర్యాదులు

## విచారణ జరిపి ఫిర్యాదుదారులకు చట్ట పరిదిలో న్యాయం చేస్తాం -జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్

**నంద్యాల క్రైం, జనవరి 5, (రిపబ్లిక్ న్యూస్):** పట్టణంలోని బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన (ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఫిర్యాదిదారుల నుంచి 78 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులతో జిల్లా ఎస్పీ స్వయంగా మాట్లాడి ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని, నిర్ణీత గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని సంబంధిత అధికారులను ఆదేశించారు.

**ఫిర్యాదులలో కొన్ని**

1).ప్రభుత్వ ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించి సుమారు 7,50,000/-రూపాయలు తీసుకొని డబ్బులు ఇవ్వకుండా ఉద్యోగం ఇప్పించకుండా మోసం చేసిందని నాకు న్యాయం చేయండని ఇందిరానగర్ ఒంగోలుకు చెందిన ఓబులేసు జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు.





2). ఎల్.ఐ.సి నందు ఏజెంట్ గా పనిచేస్తున్న లక్ష్మనారాయణ నన్ను నమ్మించి 13 సంవత్సరాలకు గాను 1,87,365 కట్టించుకొని 13 సంవత్సరాల తర్వాత 1,06,271 రూపాయలు వస్తుందని ఇదే తీసుకోవాలని నన్ను బెదిరిస్తున్నాడు. నాకు న్యాయం చేయండని నంద్యాల సాయిబాబా నగర్ కు చెందిన కృష్ణ కుమార్ జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు.

3).నువ్వు నాతో కాపురం చేయాలంటే అదనపుకట్నం తీసుకురావాలి లేదంటే బయటికి పో అని నా భర్త నన్ను శారీరకంగా మానసికంగా నిత్యం వేధిస్తున్నాడు నాకు న్యాయం చేయండని గోస్పాడు మండలం జిల్లెల్ల గ్రామానికి చెందిన బాధితురాలు జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు.

4). మా తల్లికి సంబంధించిన రెండు ఎకరాల పొలాన్ని ఈడిగ. రామకృష్ణ కబ్జా చేసుకొని తన కొడుకు శివ గౌడు పేరు మీద ఎక్కించుకోవాలని ప్రయత్నిస్తున్నాడని నాకు న్యాయం చేయండని డోన్ కోసం చెందిన రామకృష్ణ జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు.

5). జేసీబీతో నా కళ్లల్లో చెట్లు పీకించి చేనుకు అడ్డంగా రాస్తా లేకుండా చేశారని నాకు న్యాయం చేయండని మిద్దూరు మండలం తలముడిపి గ్రామానికి చెందిన అంకిరెడ్డి జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు.

# మాజీ మంత్రి జీవన్ రెడ్డి జన్మదిన సందర్బశీరా పూల గుచ్చమిచ్చి.... జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కుమ్మర్ పెళ్లి సర్పంచ్ గుమ్మడి సంతోష్

**రాయికల్ పట్టణం జనవరి 05( రిపబ్లిక్ న్యూస్)**
(జనం కోసం పుట్టినోడు జనం గుండెల్లో కొలువైనోడు మా జీవన్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రాయికల్ మండలం కుమ్మర్పల్లి గ్రామ సర్పంచ్ గుమ్మడి సంతోష్ తెలిపారు ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ మా నేత జీవన్ రెడ్డి అని మా గ్రామ అభివృద్ధికి ఎన్నో అభివృద్ధి పనులు మంజూరు చేశాడని ముందు కూడా మా కుమారిపెల్లి గ్రామానికి అన్ని విధాల సహకరించాలని మరోసారి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూన్నాను




# 36 గంటల్లో బంగారం చోరీ కేసు చేదించిన పోలీసులు.

**ఓబులవారిపల్లి జనవరి 5 రిపబ్లిక్ న్యూస్.**
మండల కేంద్రం ఓబులవారిపల్లి లోని కల్లాలామిట్ట డిసెంబర్ 31వ తేదీ అర్ధరాత్రి ఇంద్రమ్మ,జయమ్మ అనే మహిళలనుచిట్వేలి మండలం తుమ్మకొండ గ్రామానికి చెందిన పుల్లగంటి ప్రభాకర్ మరో ఇద్దరు దొంగలు కలిసి మహిళలను తాళ్ళతో కాళ్లు చేతులు కట్టేసి. వారి మెడలో ఉన్న బంగారు గొలుసులను అలాగే 36000 నగదును చోరీ. చేసి పరారైన కేసులో 36 గంటలలోనే పోలీసులు కేసును చెదించారు, దొంగిలించిన సొమ్మును రికవరీ చేసినట్లు తిరుపతి జిల్లా ఎస్పి సుబ్బరాయుడు సోమవారం తెలియజేసారు అయన ఆదేశాల మేరకు రైల్వే కోడూరు సిఐ శ్రీనివాసులు మరియు ఓబులవారిపల్లి ఎస్ఐ మహేష్ నాయుడు ఇరువురు పోలీస్ సిబ్బందితో గత మూడు రోజులుగా. గాలింపు చర్యలు చేపట్టి కేసును చేదించడంతో ఇద్దరు ముద్దాయిలను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి ముద్దాయిలను కోర్టులో హాజరు పరిచినట్లు పోలీసులు తెలిపారు ఏది ఏమైనా 36 గంటల్లో బంగారం. చోరీ చేసిన దొంగలను చకచక్యంగా పట్టుకోవడంలోఓబులవారిపల్లి పోలీసుల తీరు హర్షించదగ్గ విషయమని పలువురు గ్రామస్తులు,పోలీసులను ప్రశంసిస్తున్నరు,ఓబులవారిపల్లి పోలీసులను కోడూరు పోలీసులను తిరుపతి జిల్లా పోలీసు ఉన్నతాధికారులు అభినందించారు

# వాడు ఎవడయ్యా కాంగ్రెస్ జెండా మోసింది మేము

## అని పరోక్షంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను హెచ్చరించిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి

**రాయికల్ పట్టణం జనవరి05( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల ఇందిరాబావన్ లో జరిగిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఉద్దేశించి మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఆవేశపూరితంగా, ఆవేదనాభరితంగా చేసిన ప్రసంగం పార్టీలో ఉత్సాహం నింపింది వాడుఎవాడయ్యా కాంగ్రెస్ పార్టీ జెండా మోసింది మేము అని సంజయ్ కుమార్ పరోక్షంగా హెచ్చరించారు "శ్రీరాముడు ధర్మానికి కట్టుబడి పదితలల రావణుడిని



సంహరించాడు. నాటి నుంచి నేటి వరకు నేనూ ధర్మానికి కట్టుబడి ఉన్నాను" అని పేర్కొంటూ, రాజ్యాంగ పరిరక్షణే కాంగ్రెస్ లక్ష్యమని స్పష్టం చేశారు కార్యకర్తల హక్కులే కాంగ్రెస్ పార్టీ ప్రాణమని ఆయన పునరుద్ఘాటించారు "కాంగ్రెస్ జెండా మోసిన వారికే పార్టీ ట్కెట్. ఎప్పుడూ జెండా పట్టని వారు అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేస్తే సహించేది లేదు పార్టీ అంగట్లో సరుకు కాదు" అంటూ గట్టిగా పరోక్షంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను హెచ్చరించారు ఇంకా ఆయన మాట్లాడుతూ, స్థానిక సంస్థల్లో అక్రమ ఆధిపత్య ప్రయత్నాలు చేస్తే "మెడలు పట్టి గెంటాలి" అని చేసిన పిలుపు చర్చకు దారి తీసింది

# గొంగ్లూర్ అంగన్వాడీ బిల్డింగ్ స్కూల్ రిపేర్ కోసం 2 లక్షల 50 వేల రూపాయలు శాంక్షన్





**ఆందోల్ ప్రతినిధి జనవరి 5( రిపబ్లిక్ న్యూస్ )** సిడిపిఓ గారు డిఇ ఇ గారికి ఫోన్ చేసి స్కూల్లో పిల్లలకు మన ఇండ్లలో నార్మల్ గా వేసుకునే బండలు కాకుండా స్మూత్ బండలు వెయ్యండి. గోడలు క్రాక్, అలాగేపైన కొంచెం స్లాబ్ కూడా పాడైంది ఎక్కడైతే ప్రాబ్లం ఉందో అదంతా చూసి పూర్తి చెయ్యండి అని చెప్పింది కానీ ఏ యి కోటేశ్వర రావు, కాంట్రాక్టర్ వాళ్ల ఇష్టమొచ్చినట్టు చేసుకుంటూ అంగన్వాడీ ఆయాతోనే సిమెంట్ వేసిన దెగ్గర వాటర్ పట్టిస్తున్నారు. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న పల్లె. కిష్టయ్య గారు వెంటనే జణూా, ణజుజు, గారిని కలిసి విషయం చెప్పగానే ూజు గారు అంగన్వాడీ స్కూల్ ని సందర్శించి కాంట్రాక్టర్ తో ఫోన్ లో మాట్లాడి జణూా గారు చెప్పినట్టుగా పనులు చేయించుమని చెప్పి వెళ్ళారు.

## మున్సిపల్ ఎన్నికల పై ముందస్తు సమావేశం.





**అందోల్ జనవరి, 5, ( రిపబ్లిక్ న్యూస్)** రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మునిసిపల్ సాధారణ ఎన్నికల నిర్వహణ కొరకు సోమవారం నాడు అందోల్ జోగిపేట మున్సిపల్ ఆఫీస్ లో ముందస్తు సమావేశం కమిషనర్ రవీందర్ నిర్వహించారు. ఓటరు డ్రాఫ్ట్ రోల్ ను మునిసిపల్ కార్యాలయములో విడుదల చేశారు. ఈ జాబితాలను తేదీ 05.01.2026 వరకు అభ్యతరాలను స్వీకరించుటకు ఆదేశాలు జారీ చేశారు. సోమవారం నాడు మునిసిపల్ పరిధి లోని గుర్తింపు పొందిన రాజకీయ ప్రజా ప్రతినిధులతో సమా వేశం ఏర్పాటు చేశారు. ఈ సమా వేశానికి వివిధ రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధులు, పాల్గొన్నారు.

## బహుజన నాయకులు నేరేడు గుంట గ్రామానికి చెందిన

### ప్రసాద్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన బహుజన నాయకులు

**ఆందోల్ ప్రతినిధి జనవరి 5( రిపబ్లిక్ న్యూస్)**

అందోల్ మండలం నేరేడు గుంట గ్రామానికి చెందిన బహుజన ప్రసాద్ జన్మదినాన్ని పురస్కరించుకొని జోగిపేట పట్టణంలో మాల మహానాడు కార్యాలయం వద్ద శాలువాతో సన్మానం చేసి జన్మదిన శు భాకాంక్షలు తెలియపరిచారు నిండు నూరేళ్ళ ఆయురారోగ్యాలతోసుఖ సంతోషాలతో మరి ఎన్నో జన్మదినా లు జరుపుకోవాలని వాళ్ళు కొని యాడారు ఈ కార్యక్రమంలో డాకూరి మల్లేశం పెండ గోపాల్ దుర్గయ్య కృష్ణ బహుజన నాయకులు పాల్గొన్నారు




## రాష్ట్రానికి, రాయలసీమకు

# చంద్రబాబు వెన్నుపోటు

**వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి మరియు శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి ఎమ్మెల్సీ ఇషాక్ భాషా పార్టీ నాయకులు**



**ఓర్వకల్ ప్రతినిధి, జనవరి 5, ( రిపబ్లిక్ న్యూస్)**కాటసాని రాంభూపాల్ రెడ్డి సోమవారం రోజు మాట్లాడుతూ.రాష్ట్రానికి, రాయలసీమకు చంద్రబాబు వెన్నుపోటు తన చేతులతో కరువునేలకు మరణ శాసననం రాశారు తన లావాదేవీలకోసం, ఆర్థిక ప్రయోజనాలకోసం ఎంతకైనా ఒడిగడతారు..తెలంగాణ సీఎం రేవంత్ తో రహస్య ఒప్పందం చేసుకుని రాయలసీమ లిఫ్ట్ ప్రాజెక్ట్ ను ఆపేశారు. ఈ విషయాన్ని రేవంత్ రెడ్డి ఆ రాష్ట్ర అసెంబ్లీలో స్వయంగా వెల్లడించారు.రాష్ట్రాన్ని సర్వనాశనం చేయడానికే చంద్రబాబు ఉన్నారు. రాయలసీమ ప్రాంతానికి చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు రాజీనామాలు చేయాలి.1. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తో చంద్రబాబు చేతులు కలిపి రాష్ట్రానికి, రాయలసీమకు మరణశాసనం రాశారు. తన స్వార్థంకోసం, లాలూచీపడి రాయలసీమ ప్రాంతానికి వెన్నుపోటు పొడిచారు. తన చేతులతో కరువునేలకు మరణ శాసనం రాశారు.2. తెలంగాణ సీఎం రేవంత్ రహస్య ఒప్పందం చేసుకుని రాయలసీమ లిఫ్ట్ ప్రాజెక్ట్ ను ఆపేశారు. ఈ విషయాన్ని రేవంత్ రెడ్డి ఆ రాష్ట్ర అసెంబ్లీలో శనివారం (జనవరి 3, 2025న) స్వం వెల్లడించారు.3. ఒక ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి తన సొంత రాష్ట్రాన్ని ఈ రకంగాకట్టు పెట్టడం, రాష్ట్ర ప్రయోజాలను రాష్ట్ర ప్రయోజాలను ఈ రకంగా స్వార్థం కోసం అమ్ముకోవడం బహుశా దేశ చరిత్రలో ఎక్కడచూసి ఉండం.4. చంద్రబాబు వల్లే ఆరోజు రాష్ట్రానికి ఆల్మట్టి రూపంలో ఒక శాపం వచ్చింది.17. అయినా సరే రాయలసీమ తాగునీటి అవసరాలను దృష్టిలో పెట్టుకుని ప్రాజెక్టును ముందుకు కొనసాగింది. ప్రభుత్వం మారిన తర్వాత ఈ ప్రాజెక్టు పూర్తిగా పడకేసింది. చంద్రబాబు నాయుడు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పూర్తిగా చేతులు కలిపి, రహస్య ఒప్పందం చేసుకుని రాష్ట్రానికి, రాయలసీమకు తీరని అన్యాయం చేశారు.18. ఒక ముఖ్యమంత్రి హెూదాలో ఉండికూడా తన చేతుల ద్వారా స్వయంగా అడ్డుకున్నారు. తెలంగాణ శాసనసభలో నిన్న దీనికి సంబంధించి ఆరాష్ట్ర ముఖ్యమంత్రి వెల్లడించిన విషయాలు దీన్ని నిర్ధారిస్తున్నాయి.19. రాష్ట్రానికి, రాయలసీమ ప్రాంతానికి చంద్రబాబు చేసిన దుర్మార్గాన్ని ఖండిస్తున్నాం. ఇంతటి అన్యాయం చేసిన చంద్రబాబును ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ క్షమించరు.20. రాయలసీమ ప్రాంతానికి చెందిన టీడీపీ ఎమ్మెల్యేలు, మంత్రులు రాజీనామా చేయాలి. రాష్ట్రానికి, రాయలసీమకు ద్రోహం చేస్తున్న ప్రభుత్వంలో మంత్రులుగానూ, ఎమ్మెల్యేలుగా కొనసాగడాని ఎలాంటి నైతిక హక్కులేదు. ప్రజల ప్రయోజనాలను కాపాడలేని వీళ్లంతా చరిత్ర హీనులుగామిగిలిపోతారు.వరదలు వచ్చే సమయంలో నీళ్లు తీసుకునే అవకాశం ఇది అందుకు ఈ పథకాన్ని మంజూరు చేశారు.ఈ ప్రాజెక్టు దాదాపూ 1000 కోట్ల రూపాయలు ఖర్చు చేశారు.దీని మీద తెలంగాణ ప్రభుత్వం, చీ+u ( నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ) కేసులు ఉనాయి.మెగా కంపెనీ వాళ్ళు ఈ వర్కు చేస్తున్నారు.రోజుకు 3వీజ ల నీళ్లు తీసుకునే అవకాశం ఉంది.చెన్నై కు కూడా ఈ పథకం ద్వారానే మంచి నీటి సరఫరా చేస్తారు.రాయలసీమ మొత్తం ప్రాంతాలకు నెల్లూరు , చెన్నై ప్రాంతాలకు నీటి సరఫరా చేస్తున్నారు.ప్రస్తుతం కోర్టు లో కేసు ఉన్నందున ఫేస్ 1 కింద త్రాగు నీటి సరఫరా కోసం పనులు మళ్ళీ ప్రారంభించాలని ప్రభుత్వం మళ్ళీ ( + ా) జీవో ఇచ్చింది.పనులు ప్రారంభించడానికి ప్రభుత్వం కోర్టు లో పర్మిషన్ కోసం ప్రయత్నిస్తుంది.

ఈ ప్రాజెక్టు మొత్తం 4000 కోట్ల ప్రాజెక్టు అని తెలిపారు

# అందోల్ జోగిపేట మున్సిపల్ ఎన్నికలు అందరికీ సవాళ్లే.

**-5,6,7, వార్డుల కౌన్సిలర్స్ అభ్యర్థులు సమరానికి సై తగ్గేదే లేదు. -అందోల్ గ్రామం అభివృద్ధికై మేము వస్తున్నాం.**













**అందోల్ జనవరి 5 ( రిపబ్లిక్ న్యూస్)**

అందోల్ జోగిపేట మున్సిపల్ ఎన్నికలకు నోటిఫికేషన్ రాకముందే ఎన్నికల వేడి మొదలైంది. అందోల్ గ్రామంలో వార్డులకు సంబంధించి యువకులు రసవత్తరంగా ఎన్నికల బరిలోకి దిగుతున్నారు. 5 వార్డు నుంచి తుడుం అశోక్, పుత్ర శ్రీనివాస్ కాంగ్రెస్ నుండి బరిలోకి దిగుతున్నారు. అదేవిధంగా బిఆర్ఎస్ పార్టీ నుండి తాలూకా లక్ష్మణ్ 5 వార్డులో బరిలోకి దిగుతున్నాడు. 6వ వార్డ్ బీసీ జనరల్ వస్తే 6వార్డు నుంచి రొయ్యల శ్రీనివాస్, రాచకొండ శివకుమార్, బరిలో మేముంటామని విల్లు తెలియజేస్తున్నారు.

ఎస్సీ రిజర్వుడు వస్తే జెల్ల భాగయ్య బరిలో ఉంటానని ఈయన ధీమ వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ టిట్టు వచ్చిన రాకున్నా రెబల్ గా ఎన్నికల అభ్యర్థి బరిలోకి దిగుతామని అన్నారు .7వార్డ్ నుండి సంపత్, మల్లేశం వీరిద్దరు 7వ వార్డ్ నుంచి బరిలోకి ఉన్నారు.

ఓకే కాంగ్రెస్ పార్టీలో ఇద్దరు ముగ్గురు బరిలో ఉంటున్నారు. మరి టిట్ ఎవరికి అనేది ఎవరికీ వారే ధీమ వ్యక్తం చేసుకుంటున్నారు.

మంత్రి దామోదర్ రాజనర్సింహ గెలుపు కోసం కష్టపడ్డ కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ టిట్ ఉంటాయా లేక ఎవరికి మగ్గచూపు చూపుతాడు అనేది అయోమయంలో యువ నాయకులు ఉన్నారు. ఏది ఏమైనా మున్సిపల్ ఎలక్షన్లో యువతకు ఎక్కువ ప్రాధాన్యం ఉన్నట్టు ఓటర్లు గుసగుసలాడుతున్నారు. అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీ అయినా టిఆర్ఎస్ పార్టీ అయినా మనుషుల మధ్యలో ఉండి, కష్టసుఖాలు ఉన్నవారికి ఓట్లు వేసి గెలిపిస్తామని యువతకి ఎక్కువ అవకాశం ఉంటుందని అందోల్ గ్రామంలో వార్డులకు సంబంధించిన ఓటర్లు గుసగుసలాడుతున్నారు.





# మూడవ ప్రపంచ తెలుగు మహాసభలలో


# నంద్యాల అధ్యాపకులు ఎం.ఎం.డి.రఫీ కి ఘన సత్కారం.

## అంతర్జాతీయ కవి సమ్మేళనంలో గణిత శాస్త్ర అధ్యాపకులు ఎం. ఎండి. రఫీ కి ఘన సత్కారం.

**ప్రపంచ తెలుగు మహాసభలలో అధ్యాపకులు, రచయిత ఎం.ఎండి రఫీ కి ఘన సన్మానం.**

**నంద్యాల బ్యూరో, జనవరి 5,(రిపబ్లిక్ న్యూస్):**

ఆంధ్ర సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో మూడవ ప్రపంచ తెలుగు మహాసభలు గుంటూరు నగరంలోని శ్రీ సత్య సాయి స్పిరిచ్యువల్లో c ప్రతి మాట తెలుగు మాట c అనే నినాదంతో ప్రారంభిస్తూ మొదట cతెలుగు తల్లి, వెంకటేశ్వర స్వామిc విగ్రహాలకు పూలమాలార్పణ చేసి ఘనంగా నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్, సారస్వత పరిషత్ అధ్యక్షులు డాక్టర్ గజల్ శ్రీనివాస్ మరియు అధ్యక్షతన ప్రపంచ జాతీయ కవి సమ్మేళనం నిర్వహించారు. గజల్ శ్రీనివాస్ మాట్లాడుతూ తెలుగు భాష ద్వారా సంస్కృతి, సాంప్రదాయా లకు ప్రపంచంలోనే మంచి గుర్తింపు ఉందని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం కేజీ నుంచి పీజీ వరకు తెలుగు మాధ్యమంలో బోధన అందించాలని కోరారు. ఆంగ్ల భాష పై ఇష్టం పెంచుకుంటూ తెలుగు భాషకు దూరము కాకూడదన్నారు. ముఖ్య సమన్వయకర్త ముఖ్య సమన్వయకర్త రామచంద్రరాజు మాట్లాడుతూ తెలుగు భాష గొప్పదనాన్ని వివరిస్తూ cఅజంతా భాష cఅని ప్రేమ ఆప్యాయతలు తెలిపే భాషని మధురమైన భాష అని కొనియాడారు. తెలుగు భాష సోదర భావాలు, బంధుత్వాలు అనురాగాలు పెంచి, శత్రువులను దూరం చేస్తుందన్నారు. తెలుగు భాషకు అంతర్జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు ఉందని తెలిపారు. కవి సమ్మేళన సమన్వయకర్త కవి, రచయిత కలిమిశ్రీ మాట్లాడుతూ తెలుగు భాష కోసము కృషిచేసిన నన్నయ తిక్కన, ఎర్ర ప్రగడ, పింగళి సూరన , గిడుగు రామ్మూర్తి, గురజాడ అప్పారావు, గుర్రం జాషువా,పొట్టి శ్రీరాములు తెలుగు భాషకు చేసిన సేవలను వివరించారు. ఆ తర్వాత లిఆంధ్రమేవ జయతే లి శ్రీ జాషువా మరియు కరుణశ్రీ c జాతీయ కవి సమ్మేళన ప్రాంగణము వేదిక నందు ప్రపంచ కవి




సమ్మేళనము నిర్వహించారు శ్రీమతి రమావతి కవి సమ్మేళన పర్యవేక్షకులుగా, డాక్టర్ ఎస్.ఎస్.కొల్లిరిస్ , కొత్త గూడెం రాజేష్. సమన్వయకర్తలుగా వ్యవహరించారు. నంద్యాల జిల్లా గణిత శాస్త్ర అధ్యాపకులు రచయిత, ఎం.ఎండి.రఫీ గారు cతెలుగు భాషకు జేజేలు– తెలుగు భాష మాధుర్యము c కవిత శీర్షికను చదివి వినిపించి సభను అలరింప చేశారు. అధ్యాపకులు ఎంఎండి రఫీ గారిని అంతర్జాతీయ కవి సమ్మేళనంలో పర్యవేక్షకులు రమావతి, ఆవృత నిర్వాహకులు డాక్టర్.కలిమిశ్రీ, సమన్వయకర్తలు కొత్తగూడెం రాజేష్, డాక్టర్ ఎస్. ఎస్. ఆర్. కొల్లురిస్. శాలువా,అభినందన ప్రశంసా పత్రం, గోల్డ్ మెడల్ బహుమతితో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ శాస్త్రవేత్త రవీంద్రనాథ్, డాక్టర్ దివి హైగ్రీవాచార్యులు, శ్రీనివాసమూర్తి, డాక్టర్ కిషోర్ కుమార్, అబ్దుల్ సమాద్,ముర్తుజా, రామచంద్ర మూర్తి, బిక్కం రామసుబ్బారెడ్డి, రమణమూర్తి, తెలుగు ఉపాధ్యాయులు బి.వి.ఎస్. ప్రసాద్, ఉత్తమ ఉపాధ్యాయులు ూా శ్రీనివాస్ రెడ్డి, ూా.శేష ఫణి. మహబూబ్ బాషా. కవులు నీలకంఠమాచారి, కొప్పుల ప్రసాద్, సాహితీ ప్రియులు సాహితీవేత్తలు ఎం.ఎండి.రఫీ గారిని అభినందించారు.

# క్యాన్సర్ ను ప్రాథమిక దశలోనే గుర్తించాలి: మంత్రి ఫరూక్.

**నంద్యాల ఐఎంఏ మహిళా వైద్య విభాగం ఆధ్వర్యంలో సర్వైకల్ క్యాన్సర్ నివారణ శిబిరాలు.**

**నంద్యాల బ్యూరో, జనవరి 5,(రిపబ్లిక్ న్యూస్):**భారతీయ వైద్య సంఘం నంద్యాల శాఖ మహిళా వైద్య విభాగం ఆధ్వర్యంలో గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ నివారణ పరీక్ష శిబిరాల కరపత్రాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనారిటీ సంక్షమ మరియు న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఆవిష్కరించారు.ఐఎంఏ నంద్యాల శాఖ మహిళా వైద్య విభాగం అధ్యక్షురాలు డాక్టర్ మాధవి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మంత్రి ఫరూక్ కరపత్రాలు ఆవిష్కరించి మాట్లాడుతూ క్యాన్సర్ ను ప్రాథమిక దశలో గుర్తిస్తే నయం చేయడానికి ఆస్కారం ఉంటుందని అన్నారు. నంద్యాల మహిళా వైద్య విభాగం మహిళలలో వచ్చే క్యాన్సర్లపై అవగాహన కల్పించి, అవసరమైన స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. పరీక్షలు చేయించుకోవడానికి సంశయించాల్సిన అవసరం లేదని అన్నారు. ఎవరిలోనైనా ఉన్నప్పుడు ప్రాథమిక దశలోనే గుర్తించి చికిత్స పొందడానికి అవకాశం ఉంటుందన్నారు. మంత్రి ఫరూక్ తో పాటు పాల్గొన్న ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ నంద్యాల ఐఎంఏ ఆధ్వర్యంలో cసేవే స్ఫూర్తిగా, బాధ్యతే బాటగాc సేవా కార్యక్రమాలు గత అనేక సంవత్సరాలుగా నిర్వహిస్తున్నామని భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని అన్నారు. మంత్రి ఫరూక్ గతంలో ఆరోగ్య శాఖ మంత్రిగా ఉన్నప్పుడు కర్నూలులో క్యాన్సర్ ఆసుపత్రికి నిధులు కేటాయించి ప్రాజెక్టు ఆమోదించారని, ఇప్పుడు కర్నూలులో రాష్ట్రస్థాయి



క్యాన్సర్ ఆస్పత్రి ప్రారంభమై అన్ని రకాల క్యాన్సర్ చికిత్సలు అక్కడ అందుబాటులోకి వచ్చాయని తెలిపారునమహిళా వైద్య విభాగం అధ్యక్షురాలు డాక్టర్ మాధవి, కార్యదర్శులు డాక్టర్ సునీత డాక్టర్ శైలజ లు మాట్లాడుతూ గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ ( సర్వైకల్ క్యాన్సర్) ను ప్రాథమిక దశలోనే గుర్తించడం కోసం నంద్యాలలో ఉన్న అన్ని స్త్రీ వ్యాధి నిపుణుల ప్రైవేట్ ఆసుపత్రులలో వారం రోజులపాటు 30 సంవత్సరాలు దాటిన మహిళలకు పాప్ స్మియర్ పరీక్షలు, హెచ్.పి.వి. డిఎన్ఏ పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. ఆర్థిక స్తోమత ఉన్నవారికి 70 శాతం రాయితీ తో వెయ్యి రూపాయలకే ఈ పరీక్షలు చేస్తామని, పేదలకు ఐఎంఏ తరఫున ఉచితంగా చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో నంద్యాల ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ దుర్గాప్రసాద్, మహిళా వైద్య విభాగం అధ్యక్షురాలు డాక్టర్ మాధవి, కార్యదర్శులు డాక్టర్ సునీత, డాక్టర్ శైలజ, అకాడమిక్ విభాగం కార్యదర్శి డాక్టర్ లలిత, ఐఎంఏ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ పనిల్ కుమార్, రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ అనిల్ కుమార్ ,డాక్టర్ విజయ భాస్కర్ రెడ్డి, డాక్టర్ వసుధ,ఐఎంఏ నంద్యాల పూర్వ అధ్యక్షులు డాక్టర్ సహదేవుడు, డాక్టర్ మధుసూదనరావు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి అర్జీకి స్పష్టమైన పరిష్కారం చూపాలి

**రెవెన్యూ క్లినిక్స్ ద్వారా 255 అర్జీలు, పిజిఆర్ఎస్ లో 139 దరఖాస్తుల స్వీకరణ.**

**జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా.**





**నంద్యాల బ్యూరో, జనవరి 5,(పబ్లిక్ న్యూస్):** ప్రజల సమస్యలను సీరియస్‌గా పరిగణించి ప్రతి అర్జీకి ఖచ్చితమైన పరిష్కార మార్గం చూపాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్, ఇతర అధికారులు జిల్లా నలుమూలల నుంచి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. అదేవిధంగా కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటు చేసిన రెవెన్యూ క్లినిక్స్ ద్వారా భూ సమస్యలకు సంబంధించి 255 దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పీజీఆర్ఎస్ వేదిక ద్వారా అందిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి స్పష్టమైన నిర్ణయాలతో పరిష్కారం చూపాలని అధికారులకు సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నందున, అధికారులు మరింత బాధ్యతతో, చొరవతో మరియు వేగవంతంగా అర్జీలను పరిష్కరించాలని ఆదేశించారు. రీ-ఓపెన్ అయిన దరఖాస్తులు, ఎస్ఎల్ఏ గడువు మించిన అర్జీలు, వీఐపీ గ్రీవెన్స్‌లను అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని వెంటనే పరిష్కరించాలని స్పష్టం చేశారు. అలాగే పెండింగ్‌లో ఉన్న ఆడిట్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి, నిర్ణీత కాలపరిమితిలోగా వాటిని క్లియర్ చేయాలని సంబంధిత శాఖల అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశించారు. సమగ్ర కుటుంబ సర్వేను జనవరి నెలాఖరు నాటికి పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సర్వేకు సంబంధించి సచివాలయ సిబ్బంది నిర్ణీత గడువులో పనులు పూర్తిచేసేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రస్తుతం కొత్తపల్లి మండలంలో 31, పగిడ్యాల మండలంలో 43, ఆత్మకూరు (అర్బన్)లో 46, ఆత్మకూరు (రూరల్)లో 47, చాగలమర్రి మండలంలో 68, కోవెలకుంట్ల మండలంలో 78, కొలిమిగుండ్ల మండలంలో 15, బేతంచెర్ల మండలంలో కేవలం ఒక సర్వే మాత్రమే పూర్తయ్యిందని తెలిపారు. ఈ నేపథ్యంలో ఒక్కో సచివాలయ సిబ్బంది ప్రతిరోజూ కనీసం 30 కుటుంబాల సర్వే పూర్తి చేసేలా లక్ష్యాలను నిర్దేశించి, ఆర్డీఓలు, డివిల్డీఓలు, స్పెషల్ ఆఫీసర్లు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. నంద్యాల పట్టణానికి చెందిన రిటైర్డ్ లెక్చరర్ నారాయణరెడ్డి రుద్రవరం మండలం కొత్తూరు నుంచి గుండెంపాడు వరకు రహదారి సంబంధిత సమస్యపై జిల్లా కలెక్టర్‌కు దరఖాస్తు సమర్పించారు. దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్ సంబంధిత వివరాలు పరిశీలించి నివేదిక సమర్పించాల్సిందిగా వెంటనే తహశీల్దార్‌ను ఆదేశించారు. ఆత్మకూరు మండలానికి చెందిన రత్నమ్మ తన యావదాస్తిని కుమారులు స్వాధీనం చేసుకొని తన బాగోగులు పట్టించుకోవడం లేదని జిల్లా కలెక్టర్‌కు తెలియజేశారు. దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్, సీనియర్ సిటిజన్ల నిర్వహణ మరియు సంక్షమ చట్టం ప్రకారం తల్లిదండ్రుల సంరక్షణ బాధ్యత కుమారులదేనని వారికి అవగాహన కల్పించి, ఆమె బాగోగులు చూసేలా అవసరమైన చర్యలు చేపట్టాలని ఆత్మకూరు ఆర్డీఓను ఆదేశించారు. దొర్నిపాడు మండలం రామచంద్రాపురం గ్రామానికి చెందిన మంగళి నాగేశ్వరరావు తాను వైకల్యంతో బాధపడుతున్నందున వైకల్య పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు దరఖాస్తు సమర్పించారు. పిజిఆర్ఎస్ కార్యక్రమం ద్వారా స్వీకరించిన 139 అర్జీదారుల సమస్యలన్నింటినీ నిర్ణీత గడువులోగా పరిష్కరించేందుకు సంబంధిత అధికారులకు ఎండార్స్ చేసి తక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# జడ్పీ పాఠశాలలకు 500, గిరిజన పాఠశాలలకు 121 ముస్తాబు కిట్ల పంపిణీ.

**జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.**



**నంద్యాల బ్యూరో, జనవరి 5,(పబ్లిక్ న్యూస్):** పాఠశాల విద్యార్థుల్లో వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన పెంపొందించాలనే లక్ష్యంతో నంద్యాల జిల్లాలోని 235 జిల్లా పరిషత్ పాఠశాలలకు 500 ముస్తాబు కిట్లు, గిరిజన ప్రాంతాల పాఠశాలలు మరియు వసతి గృహాలకు 121 ముస్తాబు కిట్లు పంపిణీ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి వెల్లడించారు. సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో 500 ముస్తాబు కిట్లను జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్ రెడ్డికి కలెక్టర్ అందజేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులు పరిశుభ్రత అలవాట్లను చిన్న వయసులోనే అలవర్చుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఎదుగుతారని అన్నారు. విద్యార్థులు అనారోగ్యానికి గురికాకుండా ప్రతి తరగతి గదిలో "ముస్తాబు కార్నరు ఏర్పాటు చేసి కిట్ లో వున్న అద్దం, దువ్వెన, నెయిల్ కట్టర్, హ్యాండ్ వాష్, శానిటైజర్ వంటి అవసరమైన వస్తువులు అందుబాటులో ఉంచాలని డీఈఓను ఆదేశించారు. విద్యార్థులు ఆరోగ్యంగా, ఉల్లాసంగా ఉండే విధంగా ఈ కిట్ల వినియోగం జరగాలని, పరిశుభ్రత పాటించే విద్యార్థులను "పరిశుభ్రత నాయకులు"గా నియమించి చేతులు కడుక్కోవడం, వ్యక్తిగత శుభ్రత అలవాట్లను పర్యవేక్షించే బాధ్యతలు అప్పగించనున్నట్లు తెలిపారు. అలాగే చేతులు కడుక్కునే సరైన విధానం, గోళ్లు కత్తిరించడం, జుట్టు శుభ్రత, మరుగుదొడ్డి వినియోగం వంటి అంశాలపై పిల్లలకు సులభంగా అర్థమయ్యే విధంగా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన పొందడమే కాకుండా, ఇంటికి వెళ్లిన తర్వాత కూడా పరిశుభ్రతను ఎలా పాటించాలన్న విషయాలను తమ తల్లిదండ్రులకు వివరించే విధంగా అవగాహన కల్పించబడుతోందన్నారు. అదేవిధంగా గిరిజన ప్రాంతాల్లోని వసతి గృహాలకు 121 ముస్తాబు కిట్లను అందజేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. డోన్, బేతంచెర్ల మున్సిపల్ కమిషనర్ల సహకారంతో మరో 50 కిట్లను గురుకుల పాఠశాలలకు అందజేస్తున్నామన్నారు. అలాగే పశుసంవర్ధక శాఖ నుంచి 150 కిట్లు, వ్యవసాయ శాఖ నుంచి 30 కిట్లు సేకరించి బీసీ, సోషల్ వెల్ఫేర్ హాస్టళ్లకు పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. పరిశుభ్రతపై విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం "ముస్తాబు" కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడంపై జిల్లా కలెక్టర్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా, నూతన సంవత్సర సందర్భంగా పూల బొకేల స్థానంలో ముస్తాబు కిట్లను అందజేయాలని జిల్లా అధికారులకు సూచించగా, ఆ మేరకు అధికారులు స్పందించి ముస్తాబు కిట్లు అందజేయడాన్ని కలెక్టర్ అభినందించారు.

## స్వచ్ఛ సంక్రాంతితో గ్రామాల ముఖచిత్రం మారాలి

**- పరిశుభ్రతపై సమగ్ర చర్యలు.489 గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక పారిశుద్ధ్య చర్యలు.**

**జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.**




**నంద్యాల బ్యూరో, జనవరి 5,(పబ్లిక్ న్యూస్):** గ్రామాల రూపురేఖలను సుందరంగా తీర్చిదిద్దుతూ పరిశుభ్రతను మెరుగుపర్చే లక్ష్యంతో స్వచ్ఛ సంక్రాంతి – స్వచ్ఛ గ్రామ పంచాయతీలు కార్యక్రమాన్ని జిల్లావ్యాప్తంగా అమలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. సోమవారం కలెక్టరేట్లోని పీజీఆర్ఎస్ హాలులో ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమం అనంతరం స్వచ్ఛ సంక్రాంతి స్వచ్ఛ గ్రామ పంచాయతీ కార్యక్రమంపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, జిల్లాలో గత నెల 26 నుండి ఈ నెల 10వ తేదీ వరకు స్వచ్ఛ సంక్రాంతి – స్వచ్ఛ గ్రామ పంచాయతీలు కార్యక్రమం కింద 489 గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామ పంచాయతీలో మురికి కాలువలను శుభ్రం చేయడం, పేరుకుపోయిన చెత్త నిల్వలు మరియు చెత్త దిబ్బలను తొలగించడం జరుగుతోందన్నారు. అలాగే చెత్త నుండి సంపద తయారీ కేంద్రాల్లో తడి చెత్త, పొడి చెత్తను వేరుచేసి వర్మీ కంపోస్ట్ ఎరువుల తయారీ కొనసాగుతోందన్నారు. గ్రామస్థులు కూడ భాగస్వామ్యమై పరిశుభ్రతపై అవగాహన పెంపొందించుకొని గ్రామాల రూపురేఖల మార్పుకు సహకారం అందించాలని కలెక్టర్ ఈ సందర్భంగా కోరారు. ఇప్పటివరకు 480 గ్రామ పంచాయతీల్లోని 1,709 చెత్త దిబ్బలను శుభ్రం చేసి, 391 టన్నుల చెత్త నిల్వలను తొలగించామని తెలిపారు. అదేవిధంగా 599 పాడుబడ్డ దిబ్బలను తొలగించడంతో పాటు, 280 చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను సమర్థవంతంగా పనిచేసేలా అందుబాటులోకి తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు. అలాగే 531 నాడేపు తొట్టలలో తడి చెత్త, పొడి చెత్తను వేరుచేసి నింపడం జరిగిందని, 250 వర్మీ కంపోస్ట్ కిట్లను నింపడం ద్వారా సుమారు 7,781 కిలోల వర్మీ కంపోస్ట్ ఉత్పత్తి జరిగినట్లు కలెక్టర్ తెలిపారు.

## 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి.

**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు ప్రతిబింబించేలా శకటాలు ఏర్పాటు చేయాలి.**

**జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.**




**నంద్యాల బ్యూరో, జనవరి 5,(పబ్లిక్ న్యూస్):** 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను జిల్లా వ్యాప్తంగా అత్యంత ఘనంగా నిర్వహించేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ అనంతరం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణపై సంబంధిత శాఖల జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, జిల్లా రెవెన్యూ అధికారి రాము నాయక్‌తో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, నంద్యాల పట్టణంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు ఇప్పటినుంచే ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులను ఆదేశించారు. కళాశాల మైదానం సుందరీకరణ, జెండా వందనం ఏర్పాట్లు ఆకర్షణీయంగా చేపట్టాలని నంద్యాల ఆర్డీఓ, తహశీల్దార్, మున్సిపల్ కమిషనర్‌లను సూచించారు. దేశభక్తి ఉట్టిపడేలా ప్రతి కార్యక్రమం 15 నిమిషాల నిడివి గల నాలుగు సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని డీఈఓను ఆదేశించారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపును ఏర్పాటు చేయాలని, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్‌కు సంబంధించిన ఎటువంటి సాంకేతిక లోపాలు తలెత్తకుండా ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని ఐ అండ్ పిఆర్ అధికారులను ఆదేశించారు. డీఆర్డీఏ, హౌసింగ్, వైద్యం, డ్వామా, వ్యవసాయ అనుబంధ రంగాలు, సంక్షేమ శాఖలు, అగ్నిమాపక శాఖతో పాటు అన్ని సంక్షేమ శాఖలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రతిబింబించేలా శకటాలను ఆకర్షణీయంగా రూపొందించాలని సూచించారు. అలాగే ఆయా శాఖలు ఎగ్జిబిషన్ స్టాల్స్‌ను కూడా ఏర్పాటు చేయాలని తెలిపారు. వేడుకల నిర్వహణకు సంబంధించి అధికారులకు అప్పగించిన విధులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని, జిల్లా అభివృద్ధిపై సందేశ నివేదికను పూర్తి స్థాయిలో సిద్ధం చేసేందుకు అవసరమైన సమాచారాన్ని డీఐపీఆర్ఓకు అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రోటోకాల్ ప్రకారం ప్రజాప్రతినిధులకు ఆహ్వాన పత్రికలను వేడుకలకు రెండు రోజుల ముందుగానే పంపిణీ చేయాలని డిఆర్ఓ ను సూచించారు. ప్రతి శాఖ నుండి ఉత్తమ సేవలు అందించిన ఇద్దరు ఉద్యోగుల పేర్లను మాత్రమే ప్రశంస పత్రాలకు సిఫారసు చేయాలని స్పష్టం చేశారు.

## రెవెన్యూ క్లినిక్స్‌తో ప్రజలకు వేగవంతమైన పరిష్కారం

**ఏడు రెవెన్యూ క్లినిక్స్ ద్వారా 255 దరఖాస్తుల స్వీకరణ.**

**-జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.**




**నంద్యాల బ్యూరో, జనవరి 5,(పబ్లిక్ న్యూస్)::** జిల్లాలో రెవెన్యూ సంబంధిత సమస్యలకు త్వరితగతిన పరిష్కారం అందించాలనే ఉద్దేశంతో కలెక్టరేట్ ఆవరణంలో రెవెన్యూ యంత్రాంగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఏడు రెవెన్యూ క్లినిక్స్ ద్వారా ప్రజల నుంచి మొత్తం 255 దరఖాస్తులు స్వీకరించినట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. సోమవారం నిర్వహించిన ఈ రెవెన్యూ క్లినిక్స్‌కు జిల్లా నలుమూలల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై తమ సమస్యలపై అర్జీలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్, డిఆర్ఓ రాము నాయక్, రెవెన్యూ డివిజనల్ అధికారులు తదితరులు పాల్గొని ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. స్వీకరించిన ప్రతి దరఖాస్తును సంబంధిత రెవెన్యూ డెస్క్‌లలో నమోదు చేసి, నిర్ణీత కాలపరిమితిలో పరిష్కరించేలా అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజలకు నేరుగా సేవలు అందిస్తూ రెవెన్యూ శాఖపై నమ్మకాన్ని పెంపొందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ వినూత్న కార్యక్రమాన్ని అమలు చేస్తోందని కలెక్టర్ పేర్కొన్నారు. రెవెన్యూ క్లినిక్స్ ద్వారా సమస్యల పరిష్కారం పారదర్శకంగా, సమర్థవంతంగా జరుగుతోందని అన్నారు. ఈ సందర్భంగా రెవెన్యూ, గ్రామ, వార్డు సచివాలయ సేవలకు సంబంధించినవి-9, అడంగల్ సవరణలకు సంబంధించినవి-64, చుక్కల భూముల క్రమబద్ధీకరణ, 22-ఎ భూములకు సంబంధించినవి - 48, అసైన్డ్ భూములు, భూఆక్రమణలకు సంబంధించినవి-25, రెవెన్యూ కోర్టు విచారణలు, ఆర్ఓఆర్‌కు సంబంధించినవి-30, సర్వే, రీ-సర్వేకు సంబంధించినవి-52, దేవాదాయ, వక్ఫ్ భూములకు సంబంధించినవి-27 దరఖాస్తులు ఉన్నాయన్నారు. స్వీకరించిన అన్ని సమస్యలను ప్రత్యేక శ్రద్ధతో త్వరితగతిన పరిష్కరిస్తామని, భవిష్యత్తులో కూడా ఇలాంటి రెవెన్యూ క్లినిక్స్‌ను కొనసాగించి ప్రజలకు సత్వర న్యాయం అందిస్తామని కలెక్టర్ తెలిపారు.

## ప్రభుత్వ పథకాలు గ్రామస్థాయిలో విజయవంతంగా అమలు కావాలి

**చాబోలు గ్రామంలో 500 మందికి పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ**

**రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్, జిల్లా కలెక్టర్ జి రాజకుమారి**



**నంద్యాల బ్యూరో,జనవరి 05,(రిపబ్లిక్ న్యూస్):** భూ సంబంధిత సమస్యలను పరిష్కరించి రైతులకు రాజముద్రతో ముద్రించిన పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేస్తున్నట్లు రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షమ శాఖ మంత్రి శ్రీ ఎన్ఎండి ఫరూక్ అన్నారు. సోమవారం నంద్యాల రూరల్ మండలం చాబోలు గ్రామంలో మంత్రి జిల్లా కలెక్టర్ జి రాజకుమారి, జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్ లతో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా (పిఎంఉఅభిమ్) పథకం కింద గ్రామీణ ఆరోగ్య ఉప కేంద్రాన్ని ప్రారంభించడంతో పాటు, మహాత్మా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పల్లె పండుగఉ2.0లో భాగంగా ఏర్పాటు చేసిన మినీ గోకులాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ, "మీ భూమి ఉ మీ హక్కు" కార్యక్రమం ద్వారా రైతులు ఎదుర్కొంటున్న భూసంబంధిత సమస్యలను పరిష్కరించి, పూర్తి వివరాలతో రాజముద్రతో ముద్రించిన పట్టాదారు పాసు పుస్తకాలను అర్హులైన రైతులకు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఇందులో భాగంగానే చాబోలు గ్రామంలో 500 మందికి మందికి పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం ద్వారా రైతులకు భూమిపై పూర్తి హక్కు కల్పించడంతో పాటు భద్రత కూడా పెరిగిందన్నారు. గ్రామంలో ప్రభుత్వ ఆసుపత్రి ఏర్పాటు కోసం సొంత స్థలాన్ని దానం చేసిన దాతను మంత్రి ప్రత్యేకంగా ప్రశంసించారు. ప్రజల సంక్షమం కోసం వ్యక్తిగతంగా ముందుకొచ్చి భూమి దానం చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధిలో విద్య, వైద్యం ప్రతి ఒక్కరికీ తప్పనిసరిగా అందాల్సిన మౌలిక అవసరాలేనని మంత్రి స్పష్టం చేశారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో యువత విద్యాభివృద్ధి వైపు దృష్టి సారించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ దిశగా గ్రామ సర్పంచ్ చొరవ తీసుకొని, యువతను విద్య వైపు ప్రోత్సహించాలని మంత్రి కోరారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం భూసంబంధిత సమస్యలను పూర్తిస్థాయిలో తగ్గించాలనే ఉద్దేశంతో రీసర్వే ప్రక్రియను దశలవారీగా అమలు చేస్తోందన్నారు. గతంలో సర్వే, విస్తీర్ణం, ఆన్లైన్ అడంగల్, అన్నదమ్ములు-దాయాదుల మధ్య వివాదాలు రెవెన్యూ లేదా సివిల్ కోర్టుల ద్వారా మాత్రమే పరిష్కారం అయ్యేవని, వాటికి శాశ్వత పరిష్కారం చూపాలనే సంకల్పంతో రీసర్వే ఫేజ్ఉ2, 3, 4లను ప్రారంభించామని తెలిపారు. ఫేజ్ఉ4లో భాగంగా 30 గ్రామాలను ఎంపిక చేసినట్లు వెల్లడించారు. రీసర్వే పూర్తైన గ్రామాల్లో ప్రతి నెల 9వ తేదీలోపు ప్రభుత్వ రాజముద్రతో ముద్రించిన పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేస్తున్నామని చెప్పారు. నంద్యాల జిల్లాకు ఇప్పటివరకు 52,091 పాసు పుస్తకాలు అందగా, అందులో నంద్యాల నియోజకవర్గానికి చెందిన 10,244 పాసు పుస్తకాలు ఉన్నాయని తెలిపారు. చాబోలు గ్రామంలో 500 మంది రైతులకు పాసు పుస్తకాలు పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. పాసు పుస్తకాలలో ఏవైనా సమస్యలు ఉంటే మండల సర్వేయర్ ద్వారా పరిష్కరించుకునే అవకాశం ఉందన్నారు. గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణానికి ప్రజల అభ్యర్థన మేరకు ఇప్పటికే కొంత మేర పనులు పూర్తయ్యాయని, మిగిలిన రహదారులను కూడా త్వరితగతిన పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. _సి_నాల్ గ్రామం మధ్యలో వెళ్తున్న ప్రాంతంలో రోడ్డు లెవెలింగ్ అవసరమని కోరగా, ఇరిగేషన్ అధికారుల ద్వారా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. అలాగే జంక్షన్ ప్రమాద జోన్‌గా ఉన్నందున ఎన్హెచ్ఉ40 అధికారులతో చర్చించి తగిన భద్రతా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. గ్రామంలో గ్రామీణ ఆరోగ్య ఉప కేంద్రం ఏర్పాటుకు ఆరు సెంట్ల భూమిని దానం చేసిన ముల్లా మొహమ్మద్ ఇలియాజ్‌ను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. గ్రామాల్లో స్వచ్ఛ గ్రామ సభలు నిర్వహిస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రభుత్వ సంక్షమ పథకాల లబ్ధిని ప్రతి ఒక్కరూ పొందాలని గ్రామస్థులకు సూచించారు. జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్ మాట్లాడుతూ, మీ భూమిఉమీ హక్కు కార్యక్రమం ద్వారా జిల్లాకు ఇప్పటివరకు 52,091 పట్టాదారు పాసు పుస్తకాలు అందగా, అందులో 16 వేల పాసు పుస్తకాలను ఇప్పటికే పంపిణీ చేసినట్లు తెలిపారు. _స్_నాల్ డిసి ఛైర్మన్ ఇలియాజ్ బాషా, నంద్యాల ఆర్డీఓ విశ్వనాథ్, రూరల్ తహశీల్దార్ శ్రీవాణి, చాబోలు గ్రామ సర్పంచ్ కడియం మౌనిక తదితర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com